జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 41 విశాఖపట్నం మంగళవారం 26 అక్టోబరు 2021 8 పేజీలు వెల : 5.00

# 'ఆయుష్మాన్ భారత్' మిషన్ ప్రారంభం



వారణాసి, అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక సదుపాయాల మిషన్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ పథకం భారత దేశ ఆరోగ్య రంగంలో ఆత్మవిశ్వాసాన్ని, స్వయంసమృద్ధిని నింపుతుందన్నారు. దేశ ఆరోగ్య సదుపాయాలకు నూతన జవసత్వాలు వస్తాయన్నారు. ఈ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అతి పెద్ద, అత్యుత్తమ పెట్టుబడులలో ఒకటి ఆరోగ్య రంగంలో పెట్టుబడులని మనం ఎప్పుడూ విశ్వసిస్తామని చెప్పారు. కోవిడ్-19 మహమ్మారిపై పోరాటంలో 100 కోట్ల వ్యాక్సిన్ డోసుల పంపిణీ మైలురాయిని దాటినందుకు భారత దేశాన్ని మోదీ అభినందించారు. కాశీ విశ్వనాథుడు, గంగమ్మ తల్లి, కాశీ ప్రజల ఆశీర్వాదాల వల్ల 'అందరికీ టీకా, ఉచిత టీకా' కార్యక్రమం **(మిగతా 2లో..)**

## ఎయిడెడ్‌విద్యాసంస్థల అప్పగింతలో..
# ఎలాంటి బలవంతం లేదు: జగన్

తాడేపల్లి, అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: ఉన్నత విద్యపై తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్షా సమావేశం చేపట్టారు. ఈ సమావేశానికి విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. సమీక్షలో చర్చించిన అంశాలు..

**ఉద్యోగాల కల్పన దిశగా చదువులు ఉండాలి**

మైక్రోసాఫ్ట్‌లాంటి సంస్థలతో శిక్షణ అన్నది నిరంతరం కొనసాగాలి. కోర్సుల్లో శిక్షణను ఇంటిగ్రేట్‌చేయాలి. అప్పుడు ఉద్యోగావకాశాలు మరింతగా మెరుగుపడతాయి.



ఎడ్యుకేషనల్‌గా మనం వచ్చిన తర్వాత తేడా ఏంటి అన్నది కనిపించాలి. ఉద్యోగాల కల్పన దిశగా చదువులు ఉండాలి. జాబ్‌ఓరియెంటెడ్‌గా మన కోర్సులను తీర్చిదిద్దాలి.
ఈ ప్రభుత్వం వచ్చాక ఉన్నత విద్యలో, కోర్సుల్లో కూడా చాలా మార్పులు తీసుకు వచ్చాం.
చదువులున్నా.. ఇంటర్వ్యూల దగ్గరకు వచ్చేసరికి విఫలం అవుతున్న పరిస్థితులు చూస్తున్నాం.
అప్రెంటిస్‌షిప్ కచ్చితంగా ఉండలి. ప్రతి పార్లమెంటు స్థానంలో ఒక నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని తీసుకు వస్తున్నాం.
సర్టిఫైడ్‌కోర్సులను కరికులమ్‌లో భాగంగా చేయాలి.
ఆయా రంగాల్లో నిపుణులైన, అత్యుత్తమమైన వ్యక్తులతో కోర్సులను రూపొందించండి.
చదువులు అయిపోయిన తర్వాత కచ్చితంగా జాబ్‌వస్తుందనే విశ్వాసం, నమ్మకం ఉండాలి.
యూనివర్శిటీల్లో టీచింగ్‌స్టాఫ్‌ను రిక్రూట్‌చేయమని ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్‌ఇచ్చాం.
టీచింగ్‌స్టాఫ్ లేనప్పుడు యూనివర్శిటీలు ఉన్నా.. లాభం ఏంటి. **(మిగతా 2లో..)**



## టీడీపీని ప్రజలు తిరస్కరించారు: ఎంపీ విజయసాయిరెడ్డి

ఢిల్లీ,అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలోని అన్ని ఎన్నికల్లో టీడీపీని ప్రజలు తిరస్కరించారని వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి అన్నారు. టీడీపీ ఆఫీసుపై దాడులు ఎందుకు జరిగాయో రాష్ట్రపతికి చంద్రబాబు వివరిస్తే మంచిదన్నారు. కుట్రలో భాగంగానే రాష్ట్రంపై పెద్దఎత్తున తప్పుడు ప్రచారానికి దిగారని ఆయన ఆరోపించారు. జనాకర్షక సీఎంపై దుర్భాషలాడి ప్రజలు రెచ్చిపోయేలా చేసి, రాష్ట్రంలో అలజడి సృష్టించాలన్నదే టీడీపీ ప్రయత్నమన్నారు. 2019 నుంచి వరుసగా పార్లమెంట్, అసెంబ్లీ, మున్సిపల్, పంచాయితీ ఎన్నికల్లో టీడీపీని ప్రజలు పూర్తిగా తిరస్కరించారన్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో అధికారం అందుకోవడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు.
**(మిగతా 5లో..)**

# ఇంధన సామర్థ్యంలో ఏపీ భేష్



**జాతీయ స్థాయి సమీక్షలో ప్రశంసించిన కేంద్రం**

అమరావతి, అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: ఇంధన సామర్థ్య కార్యక్రమాలను ప్రోత్సహించడం, అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యద్భుత పనితీరు కనబరుస్తోందని కేంద్ర విద్యుత్ శాఖ పేర్కొంది. ఇంధన పొదుపులో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించింది. ఇంధన సామర్థ్య కార్యక్రమాలపై బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియోన్సీ (బీఈఈ) ఆధ్వర్యంలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలతో జాతీయస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ వివరాలను రాష్ట్ర ఇంధన పర్యవేక్షక మిషన్ సీఈఓ ఎ. చంద్రశేఖర రెడ్డిఆదివారం వెల్లడించారు.

## నాలుగు ప్రధాన డిమాండ్లతో ..
# రాష్ట్రపతిని కలిశాం: చంద్రబాబు

న్యూఢిల్లీ, అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: చంద్రబాబు బృందం సోమవారం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిసింది. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ ఏపీలో ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదంపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేశామన్నారు. నాలుగు ప్రధాన డిమాండ్లతో రాష్ట్రపతిని కలిశామన్నారు. ఏపీలో ఆర్టికల్ 356ను అమలు చేయాలని, దాడుల ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని, ఏపీలో గంజాయి, హెరాయిన్లపై చర్యలు తీసుకోవాలని, డీజీపీని రీకాల్ చేయాలని, చేసిన తప్పులకు శిక్షపడాలని కోరినట్లు చెప్పారు. 8 పేజీల లేఖను ఆధారాలతో సహా రాష్ట్రపతికి అందజేశామన్నారు. రాష్ట్రంలో ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారన్నారని చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ ఆఫీసులు, నేతలపై దాడులు చేశారని, డీజీపీ, పోలీసులకు ఫోన్లు చేస్తే స్పందించరని మండిపడ్డారు. ఘటనాస్థలికి తాను వెళ్లేసరికి దాడి చేసినవారిని పోలీసులే పంపిస్తున్నారని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదమేనన్నారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా ఏపీలో



మూలాలున్నాయని ఆరోపించారు. ఏపీలో 23వేల ఎకరాల్లో గంజాయి సాగు చేస్తున్నారని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, సహజవనరులను ఎక్కడికక్కడ దోచుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషనర్‌పై దాడులు చేసి ఇంటికి పంపించే వరకు ఊరుకోలేదన్నారు. రాష్ట్రంలో అన్ని **(మిగతా 2లో..)**

# కాకినాడ మేయర్‌గా సుంకర శివప్రసన్న ఏకగ్రీవ ఎన్నిక

తూర్పుగోదావరి, అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ మేయర్‌గా సుంకర శివప్రసన్న, డిప్యూటీ మేయర్‌గా మీసాల ఉదయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేయర్ ఎన్నికకు టీడీపీ కార్పొరేటర్లు హాజరుకాలేదు. ఎన్నిక అనంతరం మేయర్ శివప్రసన్న మీడియాతో మాట్లాడుతూ, కాకినాడ నగర అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. సహచర కార్పొరేటర్ల సహకారం ఎప్పటికప్పుడు తీసుకుంటానన్నారు. సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకూ మేయర్‌గా ఉన్న సుంకర పావనిపై మెజార్టీ కార్పొరేటర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో.. ఆమెను తొలగిస్తూ ప్రభుత్వం ఈ నెల 12న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఖాళీగా ఉన్న మేయర్, డిప్యూటీ మేయర్ పదవులకు నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఈ రోజు ఉదయం ఎన్నికలు నిర్వహించారు.

**సీఎం జగన్ సామాజిక న్యాయం: మంత్రి కన్నబాబు**

సీఎం వైఎస్ జగన్ సామాజిక న్యాయం పాటిస్తూ బలహీనవర్గాలకు రాజకీయ పదవులు ఇస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. కాకినాడ కౌన్సిల్ రెండు డిప్యూటీ మేయర్ పదవులను మత్స్యకార, రెల్లి సామాజిక వర్గాలకు ఇచ్చారన్నారు. మాటలతో కాకుండా




చేతలతో చేసి చూపించే సీఎం.. వైఎస్ జగన్ అని కన్నబాబు అన్నారు.

**ఇది కార్పొరేటర్ల విజయం: ఎమ్మెల్యే ద్వారంపూడి**

మేయర్ల ఎన్నిక కార్పొరేటర్ల విజయం అని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సీఎం జగన్ భావాలకు అనుగుణంగా మేయర్‌గా ఒక మహిళను, రెండు డిప్యూటీ మేయర్ పదవులకు ఒక బీసీ( మత్స్యకార), ఎస్సీ(రెల్లి) కార్పొరేటర్లను ఎన్నుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

# ఘనంగా జాతీయ చలనచిత్ర అవార్డులు ప్రధానం

ఢిల్లీ, అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: అత్యంత ప్రతిష్ఠత్మకమైన 67వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రధానోత్సవం ఢిల్లీలో జరిగింది. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా పలువురు అవార్డులు అందుకున్నారు. 67వ జాతీయ చలన చిత్ర అవార్డుల విజేతలు వీళ్లే..



ఉత్తమ తెలుగు చిత్రం- జెర్సీ
ఉత్తమ పాపులర్ చిత్రం- మహర్షి
ఉత్తమ నటి -కంగనా రనౌత్ (మణికర్ణిక)
ఉత్తమ నటుడు- మనోజ్ బాజ్‌పాయీ (భోంస్లే), ధనుష్ (అసురన్)
ఉత్తమ హిందీ చిత్రం- చిచ్చోరే
ఉత్తమ తమిళ చిత్రం- అసురన్
ఉత్తమ మలయాళ చిత్రం- మరక్కర్
ఉత్తమ దర్శకుడు- సంజయ్ పూరన్ సింగ్ చౌహాన్ (బహత్తర్ హూరైన్)
ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్: మరక్కర్ (మలయాళం)
ఉత్తమ సహాయ నటుడు: విజయ్ సేతుపతి(సూపర్ డీలక్స్)
ఉత్తమ సహాయ నటి- పల్లవి జోషి(ది తాష్కెంట్ ఫైల్స్)
ఉత్తమ కొరియోగ్రాఫర్: రాజు సుందరం (మహర్షి)
**(మిగతా 2లో..)**

జై భీమ్
పూలే, అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
ఆశయాల సాధన కొరకు నియమించబడిన AP కమిటీలకు
ఆహ్వానం
తేది 31-10-21
వేదిక: అంబేడ్కర్ టీవీ ఆఫీస్ PARS విజయవాడ
సమయం 10:30 AM TO 5 PM
ఎజెండా
1. స్టేట్ కమిటీ
2.చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు ర్యాలీ
3.మాక్ అసెంబ్లీ
4.కమిటీ నామినేషన్స్
5. ఇతర విషయాలపై చర్చా కార్యక్రమం
స్టేట్ వర్కింగ్ కన్వీనర్స్
శ్రీ వల్లెపు చిన్నరెడ్డెప్ప - స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
శ్రీ నమ్మి అప్పారావు - స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
శ్రీ అయినవిల్లి నారాయణ గౌడ్ - స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
శ్రీ డాక్టర్ పి.పరమశివన్ - స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
శ్రీమతి PKM హిల్డన్ - స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
డాక్టర్ మోదుగుల సుబ్బారావు - స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
శ్రీమతి G.సీతామహాలక్ష్మి బహుజన - CWC మెంబర్, ఏపీ ఇంచార్జ్ PARS
ముఖ్య అతిథులు
డాక్టర్. J.B.రాజు బహుజన (IIS-vrs) - నేషనల్ ప్రెసిడెంట్ PARS
డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన IRS-vrs - నేషనల్ కన్వీనర్ PARS
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# ఎలాంటి బలవంతం లేదు: జగన్

(మొదటి పేజీ తరువాయి)

రిక్రూట్‌మెంట్‌లో పక్షపాతాలకు తావుండకూడదు.
టీచింగ్‌స్టాఫ్‌లో క్వాలిటీ ఉండాలి. క్వాలిటీ లేకపోతే.. రిక్రూట్‌చేసినా అర్థం ఉండదు.
అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలి. అత్యంత పారదర్శకంగా నియమాకాలు సాగాలి.
క్వాలిటీ ఎడ్యుకేషన్‌కోసం పాఠ్యప్రణాళికలో మార్పులు తీసుకురావాలి. ప్రాక్టికాలిటీకి పెద్దపీట వేయాలి.

**జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆస్పత్రులను తీర్చిదిద్దుతున్నాం**

ఆస్పత్రులను జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నాం.
అలాగే ప్రతి యూనివర్శిటీ పరిధిలోకూడా జాతీయ ప్రమాణాలు ఉండాలి.
కాలేజీలన్నీ కూడా ఆయా ప్రమాణాలు పాటించేలా చూడాలి.
ఎన్ని సమస్యలున్నా సరే.. ఫీజు రియింబర్స్‌మెంట్‌విషయంలో ఎక్కడా లోటు చేయడంలేదు.
ప్రతి మూడు నెలలకు ఒకసారి కచ్చితంగా జీతాలు ఇస్తున్నాం.
ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంవల్ల సిబ్బందికి జీతాలు ఇవ్వలేకపోతున్నామనే మాట యాజమాన్యాలనుంచి రాకుండా చూసుకుంటున్నాం.
తల్లుల అకౌంట్లోకి నేరుగా డబ్బులు వేస్తున్నాం.
కాలేజీల్లో పరిస్థితులపై నేరుగా వారు ప్రశ్నిస్తున్నారు.
యూనివర్శిటీకి సంబంధించిన ప్రభుత్వ కాలేజీల్లో కూడా ఫీజురియింబర్స్‌మెంట్‌ఫీజులు కూడా ఇస్తాం.
ఇతర ప్రైవేటు కాలేజీల్లానే సమానంగా ఫీజులు చెల్లిస్తాం.
దీనివల్ల ఆర్థికంగా యూనివర్శిటీలు స్వయం స్వయంసమృద్ధి సాధిస్తాయి.

**నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు యూనివర్శిటీలతో ఇంటిగ్రేడ్ కావాలి**

పరిశోధనలమీద కూడా కొలాబరేట్‌చేసుకోవాలి. జిల్లాల్లో పరిశ్రమలతో అనుసంధానం చేసుకోవాలి.
ఒక్కో యూనివర్శిటీలో ఒక్కో రంగానికి సంబంధించి పరిశోధనలు జరిగేలా పరిశ్రమలతో కొలాబరేట్‌కావాలి.
ప్రతి వారం ఒక వీసీని పిలిపించుకుని... యూనివర్శిటీల్లో సమస్యలు, ప్రభుత్వ పరంగా అందించాల్సిన తోడ్పాటుపై కలిసి కూర్చొని చర్చించాలి. ఆ సమావేశంలో గుర్తించినా అంశాలను నా దృష్టికి తీసుకురావాలి.
తర్వాత యూనివర్శిటీ వారీగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలి.
వచ్చే మూడు సంవత్సరాల కాలానికి కార్యాచరణ రూపొందించి మూడేళ్లలో విజన్ సాధించాలి.
అన్ని యూనివర్శిటీల్లో నాక్‌రేటింగ్‌అప్‌గ్రేడ్‌కావాలి.
నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు



యూనివర్శిటీలతో ఇంటిగ్రేడ్ కావాలి.
ఆన్‌లైన్‌లో కూడా స్కిల్‌డెవలప్‌మెంట్‌కోర్సులను ఉంచాలి.
ఇంగ్లిషును మెరుగుపరచడంపైనా దృష్టిపెట్టాలి.
బేసిక్‌ఇంగ్లీష్ అన్నది తప్పనిసరి సబ్జెక్టుగా పెట్టాలి.
దీనివల్ల ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయి.

**వచ్చే నాలుగేళ్లపాటు రెండు భాషల్లో టెక్స్ట్‌బుక్స్**

తెలుగుమీడియం నుంచి ఇంగ్లిషు మాధ్యంలోకి విద్యార్థులు మారేటప్పుడు వారికి సౌలభ్యంగా ఉండటానికి రెండు భాషల్లో కూడా పాఠ్యపుస్తకాలు రూపొందించాలన్న సీఎం.. వచ్చే నాలుగేళ్లపాటు రెండు భాషల్లో టెక్ట్స్‌బుక్స్ అందించాలని తెలిపారు. "ఈ ప్రభుత్వం చదువకు ఇచ్చిన ప్రాధాన్యత మరే ప్రభుత్వమూ ఇవ్వలేదు. నాణ్యమైన విద్య ఇవ్వడానికే అనేక చర్యలు తీసుకున్నాం. మంచి చదువులతో కుటుంబాల తలరాతలు మారుతాయి" అని సీఎం జగన్ తెలిపారు అన్నారు. జగనన్న వసతి దీవెన ద్వారా లబ్ధి పొందుతున్న విద్యార్థుల్లో ఆప్షన్‌గా ఎంపిక చేసుకున్నవారికి ల్యాటాప్‌లు ఇవ్వనున్నామని అధికారులు తెలిపారు.

**ప్రమాణాలు పాటించని కాలేజీలపై రాజీ పడొద్దు: సీఎం**

ప్రతి కాలేజీలో ప్రమాణాలు పాటించాల్సిందే. ఏ కాలేజీలోనైనా ప్రమాణాలు లేకపోతే.. గుర్తించిన అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లి.. మెరుగుపరచుకోవడానికి సమయం ఇవ్వండి.
ప్రమాణాలు లేని వాటికి అనుమతులు ఇవ్వొద్దు.

**ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక డిగ్రీకాలేజీ**

గ్రామ, వార్డు సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్‌క్లినిక్స్‌లాంటి వ్యవస్థలు సమర్థవంతంగా పనియేయడానికి అవసరమైన విధానాలపై యూనివర్శిటీలు అధ్యయనం చేయాలి.
అలాగే సబ్‌రిజిస్ట్రార్, టౌన్‌ప్లానింగ్ విభాగాల్లో పారదర్శకత, పౌరులకు మెరుగైన సేవలు అందించడంపైన అధ్యయనం చేయాలి.
యూనివర్శిటీల్లో అత్యుత్తమ అధ్యాపకుల క్లాసులను రికార్డ్ చేయాలి.
సబ్జెక్టుల వారీగా ఇలా రికార్డ్ చేసి.. వీటిని ఆన్‌లైన్లో పెట్టాలి.
విద్యార్థులు సులభంగా అర్థంచేసుకోవడానికి ఈ వీడియోలు ఉపయోగపడతాయి.
ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక డిగ్రీ కాలేజీ ఉండాలి.

**ఎయిడెడ్‌విద్యాసంస్థల అప్పగింతలో ఎలాంటి బలవంతం లేదు**

ఎయిడెడ్‌విద్యాసంస్థల అప్పగింతలో ఎలాంటి బలవంతం లేదు. ప్రభుత్వానికి అప్పగించడం అన్నది పూర్తి స్వచ్ఛందం.
శిథిలావస్థలో, మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు, సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారు.
ఇలాంటి వారికి ఒక అవకాశ ప్రభుత్వం పరంగా కల్పించాం. ప్రభుత్వానికి అప్పగిస్తే.. ఆయా సంస్థలను ప్రభుత్వమే నిర్వహిస్తుంది.
లేదు తామే నడుపుకుంటామే భేషుగ్గా నడుపుకోవచ్చుదీనికి ఎలాంటి అభ్యంతరంలేదు.
ప్రభుత్వానికి ఎయిడెడ్‌విద్యాసంస్థల అప్పగింతలో ఎలాంటి బలవంతం లేదని అందరికీ స్పష్టంచేయాలి:

## 'ఆయుష్మాన్ భారత్' మిషన్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

విజయవంతంగా సాగుతోందన్నారు. దీపావళి, ఛాత్ తదితర పండుగలను దేశమంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు మోదీ ఉత్తర ప్రదేశ్‌లోని సిద్ధార్థ నగర్ నుంచి తొమ్మిది వైద్య కళాశాలలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ పాల్గొన్నారు. పీఎం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక సదుపాయాల మిషన్‌ను వారణాసి నుంచి ప్రారంభించినందుకు మోదీకి యోగి ఆదిత్యనాథ్ ధన్యవాదాలు తెలిపారు. మోదీ వారణాసి నుంచి లోక్‌సభ సభ్యునిగా ఎన్నికైన సంగతి తెలిసిందే.

## నాలుగు ప్రధాన డిమాండ్లతో .. రాష్ట్రపతిని కలిశాం: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగ వ్యవస్థలపై దాడులు జరుగుతున్నాయన్నారు. తమపై దాడులు చేసి.. తిరిగి మాపైనే కేసులు పెడుతున్నారన్నారు. టీడీపీ నేతలను అక్రమ కేసులతో వేధిస్తున్నారని చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రెండేళ్లుగా జగన్‌రెడ్డి చేస్తున్న పరిపాలనపై బుక్ రూపొందించిన టీడీపీ.. 'స్టేట్ స్పాన్సర్డ్ టెర్రర్' అనే పుస్తకాన్ని విడుదల చేసింది.

## ఘనంగా జాతీయ చలనచిత్ర అవార్డులు ప్రధానం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ యాక్షన్ కొరియోగ్రఫీ: అవనే శ్రీమన్నారాయణ(కన్నడ)
ఉత్తమ సంగీత దర్శకుడు (పాటలు): డి.ఇమ్మాన్ (విశ్వాసం)
ఉత్తమ నేపథ్య సంగీత దర్శకుడు: ప్రబుద్ధ బెనర్జీ (జ్యేష్టపుత్రో)
ఉత్తమ గాయకుడు: బ్రి. ప్రాక్ (కేసరి చిత్రంలోని 'తేరీ మిట్టీ...')
ఉత్తమ గాయని: శావని రవీంద్ర (బర్డో–మరాఠీ)
ఉత్తమ మేకప్: రంజిత్ (హెలెన్)
ఉత్తమ ఎడిటింగ్– నవీన్ నూలి (జెర్సీ)

## గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



గోనెగండ్ల, అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని తెలుగు దేశం పార్టీ నాయకులు మాజీ వైస్ యంపిపి కుర్వ బుడ్డప్ప, దరగల మాబు, కౌలుట్లయ్య నాయుడు, డాక్టర్ మిన్నల్లా, ఎస్ ఎన్ మాబువలి లు డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు, గోనెగండ్ల మండలాని కరువు మండలం గా ప్రకటించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో వేసిన పంటలు వర్షాలు లేక ఎండిపోయాయి. అందులో ఖరీఫ్ సీజన్ లో వేసిన పంటలు పత్తి,వేరుశనగ, ఆముదం, సజ్జ,కోర్రలు,ప్రొద్దుతిరుగుడు, పంటలు వేశారు. ఈ పంటలు వర్షాలు లేక ఎండిపోయాయి, నష్టపోయిన రైతులకు పంటనష్టపరిహారం ఎకరాకు 30000/–ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ వేణుగోపాల్ ఈ విషయం పై వినతిపత్రం అందజేశారు ఈకార్యక్రమంలో అక్బర్, కడపల చిన్న వెంకటేష్, పెద్ద మర్రివీడు అబ్దుల్, డీలర్ పక్కుర్ ద్దిన్, కృష్ణ, బాబా, గుండెకాయ చిన్న రంగన్న, కడపల భీమన్న, తదితరులు పాల్గొన్నారు

## ఆశ కార్యకర్తలకు సెల్ ఫోన్లు పంపిణీ




గోనెగండ్ల అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: సోమవారం నాడు మండల కేంద్రమైన గోనెగండ్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ గయాజ్ బేగం ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలకు సెల్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గయాజ్ బేగం మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మొత్తం 61 మంది ఆశా కార్యకర్తలకు సెల్ ఫోన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆశా కార్యకర్తలు వారికి,వారి విధులకు సంబంధించిన సమాచారాన్ని సెల్ ఫోన్ నందు నమోదు చేయవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలి: ఆర్డీఓ



కావలి అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి :కావలి మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని ఆర్డిఓ శీనా నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి ,ఏఎస్పీ డి.ప్రసాద్ ,ఏరియా హాస్పిటల్ సూపరడెంట్ మండవ వెంకటేశ్వర్లు లతో రివ్యు మీటింగ్ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా 100 మందితో ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు ,మలేరియా వంటి సీజన్ వ్యాధులపై కు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కులాల గణాంకాలు జరపాలి: పోతుల నాగరాజు

**రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 25: దేశవ్యాప్తంగా కులాల గణన జరపాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పోతుల నాగరాజు డిమాండ్ చేశారు .రాజ్యాంగంలో మొదటి పేజీలో ఉన్న సామాజిక న్యాయం ఆర్థిక న్యాయం రాజకీయ న్యాయాన్ని పాటిస్తామని ప్రమాణం చేసిన రాజకీయ నాయకులు రాజ్యాంగ వ్యవస్థను తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో దళితులకు బీసీలకు ఎస్టీలకు జరిగిన అభివృద్ధి ఏం లేదని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అభినవ జీసస్ లాగా ఆందరు కొనియాడుతున్నారు అని అందుకు సంతోషము కానీ రాష్ట్రంలో కీలక పదవులను ఎవరికి ఏ కులాలవారికి కేటాయించారో తెలుపుతూ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దాదాపుగా 96 కార్పొరేషన్లకు కి చైర్మన్లుగా నియమించి ఎవరెవకి ఎన్నిని నిధులు కేటాయించారో తెలపాలని కోరారు. బీసీ ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గ్రూప్ వన్ ఉద్యోగాల్లో వివక్షలు కొనసాగుతున్నాయని ఆరోపించారు.కార్పొరేషన్ చైర్మన్ లుగా ఉన్నవారందరూ నిధులు లేక అప్పులపాలై పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . రాష్ట్రంలో వైయస్ఆర్ సిపి విభాగాల్లాగా డిజిపి విభాగం ఉందేమోనని అనుమానం కలుగుతుందని అన్నారు. అద్దె కారుల్లో తిరుగుతూ అప్పులపాలయ్యి పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కులాల వారిగా లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. అవినీతి అధికారులను అందలం ఎక్కిస్తున్నారు అని ,నిజాయితీ అధికారులను ట్రాన్స్ ఫర్ చేసి సస్పెన్షన్ వేటు వేస్తున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జనరల్ సెక్రెటరీ కిరణ్ యాదవ్, సమాజ్వాది పార్టీ నాయకులు శివరాం ప్రసాద్, యువ నాయకులు, ఆర్ పి ఎస్ నాయకులు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవ ప్రతిఒక్కరి బాధ్యత: ఎమ్మెల్యే మల్లాది విష్ణు

**ఎమ్మెల్యే చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు, చిన్నారులకు వ్రాత పుస్తకాల పంపిణీ**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : క్లిష్ట సమయంలో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేయూతనందించడం అభినందనీయమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58వ డివిజన్ ఇందిరానాయక్ నగర్ లో జాతీయ ఉత్తమ పోస్ట్ మెన్ అవార్డు గ్రహీత రామచంద్ర రావు ఆధ్వర్యంలో సోమవారం పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు, పండ్లు, విద్యార్థులకు వ్రాత పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు , నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి గారు, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ నలుగురికి సాయపడే విధంగా నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న రామచంద్రరావు ని ప్రత్యేకంగా అభినందించారు. శీతాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు, చిన్నారులకు వ్రాత పుస్తకాలు అందజేయడం హర్షణీయమన్నారు. సమాజ సేవను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకుని పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రజల అవసరాలను, సమస్యలను గుర్తించి మానవతా దృక్పథంతో ఆదుకోవాలని పిలుపునిచ్చారు. మన ఎదుగులలో కీలక పాత్ర పోషించిన సమాజానికి తిరిగి సేవ చేయవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అప్పుడే సమాజాభివృద్ధి సాధించడానికి వీలు అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చుక్కపల్లి సంకేత బాబు, చుక్కపల్లి అవినాష్, ఎల్.శంకర్ రాజు, వై.శ్రీనివాసరెడ్డి, అవుతు శ్రీనివాసరెడ్డి, ధనరాజ్, రిటైర్డ్ ఎస్పై ప్రసాద్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తిలో గులాబి రంగు కాయతొలుచు పురుగుపై రైతులకు అవగాహన కార్యక్రమం



కంచికచర్ల అక్టోబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) : రైతన్న లు గులాబీ రంగు పురుగు నిమిత్తం ఎకరానికి నాలు గు నుంచి ఆరు లింగాకర్షక బుట్టలు పెట్టుకోవాలని శిక్షణ విభాగం జిల్లా వనరుల శాఖ మంజుల పేర్కొ న్నారు మండల పరిధిలోని కొత్తపేట రైతు భరోసా ఆ వరణం లో పత్తిలో గులాబి రంగు కాయతొలుచు పు రుగు పై సోమవారం రైతులకు అవగాహనకార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగామండల వ్య వసాయ అధికారి రెటపల్లి సురేష్ మంజులలు మా ట్లాడుతూ రోజుకి బుట్టలో ఎనిమిది కన్నా ఎక్కువ రెక్కల పురుగులు పడినట్లయితే ఆర్థిక నష్ట పరిమితి స్థాయి కన్నా ఎక్కువ ఉన్నట్టుగా గుర్తించి నివారణ చ ర్యలు తీసుకోవాలని సూచించారు పత్తి కాల పరిమి తి తగ్గించుకోవాలి అన్నారు పొలంలో గుడ్డి నువ్వుల ను గమనించుకుని ఏరియాలని అవసరమైన పురు గు మందులను తాగిన మోతాదులో పిచికారి చేసు కోవాలన్నారు అలాగే వేపనూనె 1500పిపియం ను ఎక్కువగా వినియోగించుకోవాలని గులాబీ రంగు కా య తొలుచు పురుగు నివారణకు తయోడికార్బ్ 30 0గ్రా లేదా క్లోరిపైరిఫాస్ 500 మి.లీ ప్రోఫెనోఫోస్ 40 0మి.లీ పిచికారి చేసుకోవాలని సూచించారు ఈ కా ర్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధి కారిణి ఉషా కుమారి, సర్పంచ్ ప్రత్తిపాటి.సునీత, మ రియు రైతన్నలు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమం



ఏలూరు అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు సోమవారం ఏలూరు జడ్పీ బంగ్లా లో జిల్లా పరిషత్ చైర్మన్ మరియు పాలకొల్లు వైసీపీ ఇంచార్జ్ కవురు శ్రీనివాస్ కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పాలు పొంగించి గృహ ప్రవేశం చేశారు. ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు " శ్రీమతి తానేటి వనిత, జిల్లా పార్టీ ముఖ్య నాయకులు, పాలకొల్లు నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలోఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు అక్టోబర్ 25 ప్రజాపాలనప్రతినిధి మండ లంలోని రామన్నపేట గ్రామంలో కన్నెగంటి ప్రభాకర్ రావు కుమారుడు మురళి వివాహ వేడుకలో ఎమ్మె ల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి ,శుభాకాంక్షలు తెలిపినారుఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# అన్నదాతలలో ఆత్మ విశ్వాసం నింపిన జగనన్న ప్రభుత్వం: ఎమ్మెల్యే మల్లాది విష్ణు

**సెంట్రల్ లో రైతు భరోసా రెండో విడత ద్వారా 81 రైతు కుటుంబాలకు రూ. 3,24,000 లబ్ధి**

**రెండున్నరేళ్లలో రైతు భరోసా ద్వారా మొత్తం రూ. 25,78,500 అందజేత**



విజయవాడ అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపిందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు రుణదాతలపై ఆధారపడకుండా అవసరమైన వనరులు సకాలంలో కొనుగోలు చేసుకునేందుకు గాను రైతు భరోసా పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. 2019-20 ఆర్థిక సంవత్సరంలో సెంట్రల్ నియోజకవర్గానికి గాను 73 రైతు కుటుంబాలకు రూ. 13,500 చొప్పున రూ. 9 లక్షల 85 వేల 500 అందజేయడం జరిగిందన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో 73 రైతు కుటుంబాలకు గాను రూ. 13,500 చొప్పున రూ. 9 లక్షల 85 వేల 500 రూపాయలను అందజేశామన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి గానూ రైతు భరోసా మొదటి విడత కార్యక్రమంలో భాగంగా 81 రైతు కుటుంబాలకు రూ. 6,07,500 రైతుల ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. రెండో విడతకు గాను 81 రైతు కుటుంబాలకు మంగళవారం రూ. 3 లక్షల 24 వేల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. 2019 నాటి నుంచి ఇప్పటివరకు రెండున్నరేళ్లలో మొత్తంగా 81 రైతు కుటుంబాలకు రూ. 25 లక్షల 78 వేల 500 రూపాయలు రైతు భరోసా పథకం ద్వారా లబ్ధి చేకూరినట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులకు అన్నదాతల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత చంద్రబాబు ప్రభుత్వం రైతులను నిండా దగా చేసిందని.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వంచించిందని మల్లాది విష్ణు గారు పేర్కొన్నారు. కానీ సీఎం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం రైతుల ముంగిటకే వ్యవసాయ పథకాలను తీసుకువచ్చిందని వెల్లడించారు. రైతులు తమ సొంత కాళ్లపై నిలబడాలన్నదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా గత తెలుగుదేశం హయాంలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులకు బకాయిలు పెట్టిన రూ. 990 కోట్లను.. జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారం చేపట్టగానే చెల్లించడం జరిగిందన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రైతులపై పైసా కూడా ఆర్థిక భారం పడనీయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వైఎస్సార్ రైతు భరోసా, ఉచిత పంటల బీమా పథకం, రాయితీ విత్తనాలు, పురుగుమందులు, యాంత్రీకీకరణ పరికరాలు వంటి సంక్షేమ పథకాలతో జగనన్న ప్రభుత్వం రైతులను ఆదుకుంటోందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో అమలవుతున్న రైతు భరోసా పథకం కాన్సెప్ట్ చాలా బాగుందని ఇటీవల ప.గో. జిల్లా పర్యటనకు వచ్చిన కేరళ వ్యవసాయ శాఖ మంత్రి పి.ప్రసాద్ సైతం అభిప్రాయపడటం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా రైతులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వానికి రైతన్నలు అండగా నిలవాల్సిన అవసరం ఉందని మల్లాది విష్ణు గారు కోరారు.

## స్పందన ద్వారా సమస్యల్లో ఉన్న సామాన్య ప్రజలకు న్యాయం అందించాలి



మచిలీపట్నం ప్రజాపాలన ప్రతినిధి : సమస్యతో వచ్చిన ఫిర్యాదుదారులు నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యకు చట్ట పరిధిలో పరిష్కారం చూపుతామని హామీ అందించిన జిల్లా ఎస్పీలిమీ సమస్య ఏదైనా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, చట్టపరిధిలో పరిష్కారం అందిస్తామని భరోసా.మీ సమస్య ఏదైనా, మీకు ముందుగా పోలీసుశాఖ అండగా నిలబడుతూ మీ సమస్యకు తగు విచారణ జరిపి ,చట్ట పరిధిలో పరిష్కారం అందిస్తామని జిల్లా ఎస్పీ శ్రీ సిద్ధార్థ కౌశల్ ఐపీఎస్ ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన లిస్పందనలి కార్యక్రమంలో అన్నారు. తీవ్ర సమస్యలతో వచ్చిన బాధితులకు ఫిర్యాదు స్వీకరించే క్రమంలో మనం చిరునవ్వుతో ఆ ఫిర్యాదును స్వీకరించి వారితో మనస్పూర్తిగా మాట్లాడితే వారి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని, తద్వారా పోలీస్ శాఖ పై వారికున్న ప్రతికూల దృక్పథం తొలగిపోవడమే కాక, ఏ సమస్య ఉన్న ధైర్యంగా ఫిర్యాదు చేయగలరని జిల్లా ఎస్పీ తెలిపారు.బిఈ రోజు స్పందన కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ఫిర్యాదుదారులు రాగా వారితో ఎస్పీ గారు ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలు విని ఆ సమస్యలో ఎస్పీ గారు ఉంటే ఏ విధంగా ఇబ్బంది పడతారో అని ఆలోచించి, దానికి అనుకూలంగా ఆ సమస్యకు చట్ట పరిధిలో విచారణ జరిపి న్యాయం అందించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ రోజు మొత్తం 52 ఫిర్యాదులు అందినవి.

ఈరోజు స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులు

1. గుడివాడ నుండి ఒక వివాహిత వచ్చి తనకు 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని కొంతకాలం పాటు వారి కాపురం సజావుగా సాగిన, వివాహ సమయంలో ఇచ్చిన కట్నం కానుకలు సరిపోలేదని అదనపు కట్నం తీసుకురావాలని భర్త, అత్తింటివారు తీవ్ర వేధింపులకు పాల్పడుతున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు చేయగా, ఆ ఫిర్యాదు తగిన విచారణ జరిపి పరిష్కారం చేయాలని ఆ ఫిర్యాదును గుడివాడ సిఐ గారికి బదిలీ చేయడం జరిగింది.బి

2. కైకలూరు నుండి ఒక వ్యక్తి వచ్చి, తాను చేపల చెరువులు సాగుచేస్తూ జీవిస్తున్నానని, ఈ క్రమంలో సంవత్సరంన్నర క్రితం మా గ్రామస్థుడైన ఒక వ్యక్తికి చేపల చెరువుల లీజు కి ఇవ్వడం జరిగిందని, లీజ్ డబ్బులు చెల్లించకపోవడమే కాకుండా అడుగుతున్నందుకు చంపుతామని బెదిరిస్తున్నారని, రక్షణ కల్పించి న్యాయం చేయమని ఎస్పీ గారిని కోరగా, ఈ ఫిర్యాదుపై పూర్తిస్థాయి విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని కైకలూరు సిఐ గారిని ఆదేశించారు.

3. కోడూరు నుండి ఒక మహిళ వచ్చి ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడిన ఇళ్లస్థలన్ని సరిహద్దు దారులు ఆక్రమించాలని చూస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని, న్యాయం చేయాలని ఎస్పీ గారిని కోరగా కోడూరు ఎస్ఐ గారికి ఆ ఫిర్యాదును బదిలీ చేసి చట్టపరిధిలో పరిష్కారం చూపాల్సిందిగా తెలిపారు.

# కమిషనర్ సృజన సేవలు అమోఘం



విశాఖపట్నం, అక్టోబర్ 25, (ప్రజాపాలన బ్యూరో ): గ్రేటర్ విశాఖ మున్సిపల్ కమిషనర్ సృజన సేవలు అమోఘమని స్థానిక వై సి పి నాయకులు అన్నారు సోమవారం స్థానిక హెూటల్ లో మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, ఆధ్వర్యంలో జరిగిన ఫేర్ వెల్ కార్యక్రమం జరిగింది జీవీఎంసీ డిప్యూటీ మేయర్లు , వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్లు , కార్పొరేటర్లు తో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో వంశి కృష్ణ మాట్లాడుతూ పరిపాలన లో డైనమిక్ లీడర్ గా, ప్రజాపరిపాలనలో అందరి మన్ననలు పొందరని అన్నారు విశాఖ అభివృద్ధి లో కీలక పాత్ర పోషించిన సృజన కు అభినందినలు తెలిపారు. విశాఖలో అనేక మంది అధికారులు పనిచేసినప్పటికి సృజన విశాఖ ప్రజలలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా , అధికారులుతో, రాజకీయ నాయకులుతో కలసి వారిని సమన్వయపరుస్తూ విశాఖ అభివృద్ధి లో కీలక పాత్ర పోషించారని అన్నారు. డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ గా బదిలీ అయిన సృజన మరింత పురోభివృద్ధి సాధించి, ప్రజల మనిషిగా, అందరి మన్ననలు పొంది , విశాఖకు త్వరలో కలెక్టర్ గా రావాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో పలువురు వక్తులు శుభాకాంక్షలు తెలిపారు.



## బాణాసంచా దుకాణం ప్రారంభం



ఏలూరు అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం ఎస్ ఆర్ కె ఆర్ ఆర్ కాలేజీ దాటినా తరువాత, పెదమిరం గాంధీ కెన్సర్ హాస్పిటల్ ప్రక్కన, ఐస్ ఫ్యాక్టరీ ఆవరణలో డి సి ఇ.ఎం.ఎస్ వారి బాణా సంచా విక్రియ దుకాణం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం పశ్చిమ గోదావరి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకట స్వామి ఆధ్వర్యంలో... ముఖ్య అతిధులు గా ఉండి నియోజకవర్గం ఇంచార్జ్ . శ్రీ గోకరాజు రామరాజు మరియు డి సి సి బి పి వి ఎల్ నరసింహరాజు చేతుల మీదుగా బాణా సంచా దుకాణాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో అతిధులుగా జెడ్ పి టి సి నరసింహ రావు ఎంపీపీ, నరసింహ రాజు గారు, ఏఎంసి చైర్మన్ తిరుమాని ఏడుకొండలు , కామన నాగేశ్వర్ రావు , ఎస్ రాజు గూడూరి ఉమాబాల , కోడె యుగంధర్ గా, మేదిడ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో కీచక టీచర్

**విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన.. ఉర్దూ ఉపాధ్యాయుడు..**

**5వ తరగతి విద్యార్థులకు నిలిచిత్రాలు చూపిస్తున్న ఉపాద్యాయుడు హుస్సేన్**

**పాఠశాల వద్ద తల్లిదండ్రుల ఆందోళన,పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు**

సత్తెనపల్లి, అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి: విద్యాబుద్దులు చెప్పాల్సిన టీచర్ దారి తప్పాడు. విద్యార్థినులతో అనుచితంగా ప్రవర్తించాడు. విషయం తల్లిదండ్రులకు తెలియడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల వద్ద ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సత్తెనపల్లి పట్టణం 17వ వార్డ్ కుమ్మరిపాలెం వద్ద ఉన్న ఉర్దూ స్కూల్ లో కొమెరపుడి గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు.అయితే అతను గత కొంత కాలంగా మాతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని,నీలి చిత్రాలు చూపిస్తూ లైంగికదాడి చేస్తున్నారని.. టీచర్ హుస్సేన్ వేధింపుల గురించి తమ తల్లిదండ్రులకు తెలియజేశారు. దీంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. టీచర్ హుసేన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు తల్లిదండ్రులను పోలీసు స్టేషన్ వద్దకు పిలిపించి మాట్లాడుతున్నారు.కేసు నమోదు చేసి విచారణ జరుపుతామని హామీ ఇచ్చారని తెలిసింది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


# వ్యవసాయ రంగంలోనూ వాలంటీర్ వ్యవస్థ: మంత్రి కన్నబాబు

**ఆర్బీకేలు పగలంతా తెరిచుండేలా..**




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ లో జగన్ సర్కారు అమలు చేస్తోన్న వాలంటీర్ విధానం విజయవంతంగా సాగుతోన్న దరిమిలా ఇప్పుడు వ్యవసాయ రంగంలోనూ ఆ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నారు. రైతు భరోసా కేంద్రాలకు అన్నదాతలు ఎప్పుడు ఏ అవసరం కోసం వచ్చినా అవి తెరిచే ఉండేలా ప్రతి చోటా ఓ వాలంటీర్ ను అనుసంధానం చేయనున్నారు..ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో జగన్ సర్కారు ఆంధ్రప్రదేశ్ లో ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కితాబు లభించడం తెలిసిందే. ఏపీ మోడల్ ను కేరళతోపాటు ఇతర రాష్ట్రాలూ అమలు చేస్తున్నాయి. కాగా, ఇప్పుడు వ్యవసాయ రంగంలోనూ వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టేందుకు వైసీపీ సర్కారు సిద్దమైంది. రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలు(ఆర్బీకేల) ద్వారా రైతులకు మరిన్ని సేవలను అందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి..విత్తనాల పంపిణీ నుంచి పంటల విక్రయాల దాకా అన్ని సేవలను రైతుల ముంగిటకు తీసుకొచ్చే లక్ష్యంతో జగన్ సర్కారు గతేడాది మే 30 నుంచి రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 10,778 ఆర్బీకేలు ఉండగా, వాటిలో వ్యవసాయ, అనుబంద శాఖలకు చెందిన 14,287 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే, పంటల నమోదు (ఈ క్రాప్)తో పాటు రైతులకు అందించే వివిధ రకాల సేవల కోసం సదరు సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాల్సిన క్రమంలో ఆర్బీకేలను మూసివేయాల్సిన పరిస్థితి నెలకొంది.

ఆర్బీకేల్లో ప్రతిరోజూ ఉదయం 7 నుంచి 9 వరకు, తిరిగి సాయంత్రం 3 నుంచి 6 వరకు మాత్రమే సేవలు అందుతున్నాయి. దీంతో ఆర్బీకేలకు వచ్చే రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగానే వ్యవసాయ రంగంలోనూ వాలంటీర్ వ్యవస్థను తీసుకురావాలని, ఆర్బీకేలో ఎవరో ఒకరు రైతులకు అందుబాటులో ఉండాలన్న ఆలోచనతోనే ప్రతి కేంద్రానికి ఒక వాలంటీర్ ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇప్పటికే ప్రతి ఆర్బీకేకు ఒక వ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించిన సహాయకులు, గ్రామస్థాయిలో బ్యాంకింగ్ సేవలందించే లక్ష్యంతో ప్రతి ఆర్బీకేకు ఓ బ్యాంకింగ్ కరస్పాండెంట్ ను అనుసంధానించారు. వీరికి తోడు ఇప్పుడు ఒక్కో ఆర్బీకేలో ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో చురుకుగా పనిచేసే వాలంటీర్లను ఎంపిక చేసి, వారికి ఆర్బీకే కార్యకలాపాలపై శిక్షణ ఇవ్వాలని సర్కారు భావిస్తున్నది. అన్నదాతలు ఎప్పుడు ఏ అవసరం కోసం వచ్చినా ఆర్బీకేలు తెరిచే ఉండేలా చూస్తామని వ్యవసాయశాఖ మంత్రి కన్నబాబు ఇటీవల ఓ సందర్భంలో స్పష్టం చేశారు.

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 26, అక్టోబరు 2021

# తూతూ మంత్రమేనా?

దేశంలోని గ్రాండ్ ఓల్డ్ పార్టీ. దశాబ్దాలు దేశాన్ని ఏలిన పార్టీ. వరుస పరాజయాల వల్ల ప్రస్తుతం ప్రభుత్వానికి ప్రతిపక్షమైన పార్టీ. ఆ పార్టీ అత్యున్నత నిర్ణాయక సంఘ ప్రతినిధులందరూ సమావేశమైతే? అదీ ఏకంగా రెండేళ్ళ పైచిలుకు తర్వాత భేటీ అయితే? పార్టీ సభ్యులే కాదు... పరిశీలకులూ అనేక కీలక నిర్ణయాల కోసం చూస్తారు. అలా చూసినప్పుడు శని వారం నాటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం నిరాశపరిచింది. కీలకమైన నిర్ణయాలేమీ జరగలేదు. ఏడాది తరువాతెప్పుడో, వచ్చే ఏడాది ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 20 మధ్య పార్టీ సంస్థాగత ఎన్నికలుంటాయని మాత్రం చాలా ఉదారంగా ప్రకటించింది. పార్టీలోని అనేక లోపాలను లేవనెత్తుతూ, ఫుల్ టైమ్ అధ్యక్షుడు కావాలంటున్న 23 మంది సీనియర్ నేతల అసమ్మతి బృందం 'జీ–23'కి కూడా పరోక్ష సమాధానాలతోనే సోనియా గాంధీ సరిపెట్టారు. వెరసి, కీలకమైన సీడబ్ల్యూసీ సైతం పార్టీ కన్నా సోనియా పరివారానికే ప్రాధాన్యమిస్తూ, పార్టీ పగ్గాలు మళ్ళీ రాహులే అందుకోవాలన్న వినతులు చేస్తూ తూతూమంత్రంగా ముగియడం ఓ విషాదం. ఆత్మ పరిశీలన అవకాశాన్ని కాంగ్రెస్ చేతులారా వదులుకొని, 'పరివార్ బచావో వర్కింగ్ కమిటీ' అనే బీజేపీ విమర్శకు తావిచ్చింది. పార్టీకి అత్యున్నతమైన సీడబ్ల్యూసీ 2019 ఆగస్టు తర్వాత సమావేశమవడం ఇదే తొలిసారి. ఇన్ని రోజుల తరువాతి ఈ సమావేశం సాధించినదేమిటంటే చెప్పడం కష్టం. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయం పాలైనప్పుడే యువనేత రాహుల్ గాంధీ పార్టీ అధ్యక్ష పదవిని వదులుకున్నారు. అప్పటి నుంచి సోనియాయే పార్టీకి ఆపద్ధర్మ సారథి. అంటే, దేశంలోని అతి పెద్ద వయసు పార్టీకి, దాదాపు రెండున్నరేళ్ళుగా ఆపద్ధర్మ అధ్యక్షురాలే ఉన్నట్టు! ఇదో విచిత్ర పరిస్థితి. సోనియా మాత్రం 'నేను ఫుల్‌టైమ్ ప్రెసిడెంట్‌ని' అంటూ మొన్న సీడబ్ల్యూసీలో హూంకరించారు. 'అందరికీ అందుబాటులో ఉండే ప్రెసిడెంట్‌ని' గనక ఏదైనా మీడియాకు ఎక్కకుండా, తనకే నేరుగా చెప్పవచ్చంటూ జీ–23కి పరోక్షంగా చురకలేశారు. కానీ, అధ్యక్ష పీఠంలో లేకున్నా, కీలక నిర్ణయాలు తీసుకుంటూ తప్పులు చేస్తున్న సొంత కొడుకుపైనా, పంజాబ్‌లో సీఎం మార్పు లాంటి అనాలోచిత నిర్ణయం తీసుకున్న కూతురిపైనా విమర్శలు చెబితే, వినేంత సహనం సోనియాకుంటుందా అన్నది ప్రశ్న. పార్టీ పగ్గాలు చేతిలో లేకుంటేనేం... కాంగ్రెస్ పార్టీకి కిరీటంతో పాటు బాధ్యత కూడా లేని రాకుమారుడిగా రాహుల్ చలామణీ అవుతున్నారు. నిజానికి, 2014 నుంచి ఇప్పటి దాకా పార్టీకి జరిగిన అనేక నష్టాలకు కుదురులేని ఈ కుర్ర నేత బాధ్యత కూడా చాలానే ఉందనేది స్వపక్షీయుల్లోనే కొందరి భావన. రాహుల్ బరిలోకి దిగినప్పటి నుంచి ఇప్పటి దాకా వరుసగా రెండుసార్లు లోక్‌సభలో కనీసం ప్రతిపక్ష హోదాకు కావాల్సినన్ని స్థానాలనైనా కాంగ్రెస్ గెలవనేలేదు. 2018లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో పార్టీ గెలవనైతే గెలిచింది కానీ, పార్టీ పెద్ద అప్రయోజకత్వం కారణంగా అంతకన్నా ఎక్కువ రాష్ట్రాల్లో అధికారానికి దూరమైంది. ఇక, 2019 లోక్‌సభ ఎన్నికల్లో స్వయంగా రాహుల్ తమ కుటుంబానికీ, పార్టీకీ కంచుకోట లాంటి అమేథీ నుంచే ఓడిపోయారు. కనీసం ఈ ఏడాది మేలో అస్సామ్, పశ్చిమ బెంగాల్, కేరళ ఎన్నికలలోనూ రాహుల్ తన సమర్థతను చూపలేకపోయారు. పార్టీలో 'సమూలమైన మార్పులు' తేవాలని జీ–23 బృందం గత ఏడాది ఆగస్టులోనే సోనియాకు తొలి లేఖాస్త్రం సంధించింది అందుకే! పార్టీకి కంచుకోటగా మిగిలిన పంజాబ్‌లో సైతం సీఎం మార్పుతో సంక్షోభం తెచ్చింది – తల్లి చాటు బిడ్డలే. జీ–23 మరో లేఖాస్త్రం విసిరి, పత్రికా సమావేశం పెట్టి మరీ తమది 'జీ హుజూర్' బృందం కాదని తొడగొట్టారంటే పరిస్థితి ఎంతదాకా వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల్లో తప్పనిసరై భేటీ అయిన సీడబ్ల్యూసీ కాంగ్రెస్ పతనావస్థకు కారణాలు విశ్లేషించుకొని, దిద్దుబాటు చర్యలు చేపడితే బాగుండేది. ఆ పని చేయలేదు. పూర్తికాలం అధ్యక్షురాలినని చెప్పుకోవడానికి సోనియాకు ఇంత కాలం ఎందుకు పట్టిందో అర్థం కాదు. పంజాబ్ తదితర రాష్ట్రాల్లో సమస్యలు తలెత్తినప్పుడల్లా కన్నబిడ్డల్ని పరిష్కారం కోసం పంపి, పార్టీలో నిర్ణయాలు ఎవరు తీసుకుంటున్నారనే ప్రశ్నలు తలెత్తేలా చేశారామె. ఇప్పుడిక తప్పక తానే అధినేత్రినని ఆమె నోరు విప్పాల్సి వచ్చింది. ఆ మేరకు అస్మదీయులకు మేళం కొట్టి, అసమ్మతీయుల నోటికి తాళం వేశారు. సంస్థాగతంగానూ, నిర్ణయాలు తీసుకోవడంలోనూ ప్రజాస్వామ్యం కాంగ్రెస్ ప్రత్యేకత. వారసుల మోజులో పడి పోగొట్టుకున్న ఆ పాత సంప్రదాయాన్ని పునరుద్ధరించడానికీ, పార్టీలో పునరుత్తేజం తేవడానికీ ఇది కీలక సందర్భం. ప్రభుత్వాన్ని పరుగులు పెట్టించాలంటే, చురుకైన ప్రతిపక్షం అవసరం. పైపెచ్చు, యూపీ, ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా, పంజాబ్‌లలో వచ్చే ఏడాదే ఎన్నికలున్నాయి. మరి, కాంగ్రెస్, దానికి వారసులమని భావిస్తున్న గాంధీ పరివారం ఇప్పటికైనా మారతాయా? స్తబ్ధతను పోగొట్టుకొని, సరైన కార్యాచరణలోకి దిగుతాయా? కరోనాలో వైఫల్యం, రైతుల ఆందోళన, లఖింపూర్ ఖేడీ లాంటి ఘటనలు అనుకూలించినా, బీజేపీకి బలమైన ప్రత్యర్థిననే నమ్మకం జనంలో తేగలిగితేనే కాంగ్రెస్‌కు ఓట్లు వస్తాయని మర్చిపోకూడదు. అధినేత్రిని తానే అన్న సోనియా ప్రకటన రాహుల్, ప్రియాంకలకు రిలీఫ్. యూపీ, పంజాబ్ లాంటి చోట్ల ఫలితాలెలా ఉన్నా ఆ భారం వారు మోయక్కర్లేదు. అయితే పార్టీలోనైనా, ప్రభుత్వంలోనైనా అధికారం చేతిలో ఉండాలనుకోవడంలో తప్పు లేదు. బాధ్యతల బాదరబందీ లేని అధికారాన్ని ఆశిస్తేనే పెద్ద చిక్కు!

# ఎయిర్ ఇండియా అమ్మకం దగా...



ఎయిర్ ఇండియా వాటాల్లో 76 శాతం రూ.49 వేల కోట్లకు అమ్ముతామని, మిగిలిన 24 శాతం తమ వాటాగా ఉంచుకుంటామని కేంద్ర ప్రభుత్వం 2018లో ప్రకటించింది. ప్రైవేట్ కంపెనీలు కుమ్మక్కై ఎవరూ కొనడానికి ముందుకు రాలేదు. దానితో కేంద్రం తన నిర్ణయాన్ని మార్చుకుని నూరు శాతం వాటాలు అమ్మడానికి సిద్ధమైంది. కార్పొరేట్లకు అనుకూలంగా వారు పాడిందే బిజెపి పాట అని ఎయిర్ ఇండియా అమ్మకంలో రుజువైంది. గత 20 సంవత్సరాల నుంచి ఎయిర్ ఇండియా అమ్మకం వాయిదా పడుతుండగా... ఈ నెల 15న అమ్మకపు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం ముగించింది. 67 సంవత్సరాల తర్వాత టాటా కంపెనీ తిరిగి ఎయిర్ ఇండియా యాజమాన్యం పగ్గాలు చేపట్టిందని పలు పత్రికలు ప్రశంసించాయి. ఎయిర్ ఇండియాను టాటా కంపెనీకి రూ.18 వేల కోట్లకు అమ్మింది. వెంటనే రూ.2700 కోట్లు చెల్లిస్తాననగా అందుకు కేంద్రం ఆమోదించింది. రూ.15,300 కోట్లు బ్యాంకుల లోను టాటా కంపెనీ వాయిదాల పద్ధతుల్లో చెల్లిస్తుంది. రూ.2700 కోట్లు కూడా బ్యాంకులే అప్పులిస్తాయి. ఇదీ వీరి అమ్మకపు నాటకం. ఎయిర్ ఇండియా అమ్మకంలో వున్న అసలు బాగోతాన్ని పరిశీలించడం ఎంతైనా అవసరం. త్రివర్ణ పతాకాన్ని గగనతలాన రెపరెపలాడిస్తూ ప్రపంచంలోని అన్ని దేశాల్లో కనిపించే ఏకైక విమాన కంపెనీ ఎయిర్ ఇండియా మాత్రమే. దేశభక్తి గురించి గొప్పలు చెప్పే బిజెపి ప్రభుత్వం ఆకాశవీధిలో త్రివర్ణ పతాకం ఎగరకుండా రెక్కలు విరిచేసింది. 1950 నుంచి టాటా ఆధ్వర్యంలో నడిచిన సంస్థలో అభివృద్ధి లేకపోవడంతో 1953లో కేంద్ర ప్రభుత్వం జాతీయం చేసింది. ఆ తర్వాత ఎయిర్ ఇండియా వేల కోట్ల రూపాయలను పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి చెల్లించింది. అటువంటి సంస్థను ప్రైవేట్ టాటా కంపెనీకి కారుచౌకగా కట్టబెట్టింది. ఎయిర్ ఇండియా దేశానికి చేసిన సేవలు అమోఘం. ప్రభుత్వానికి, రాజకీయ నాయకులకు ఉచిత సేవలందించిన ఏకైక కంపెనీ అది. గల్ఫ్ యుద్ధ కాలంలో లక్ష మందిని 440 సార్లు విమానాల ద్వారా భారత దేశానికి చేర్చిన చరిత్ర వుంది. కోవిడ్ సమయంలో ప్రపంచంలోని అత్యధిక దేశాల నుంచి ప్రజలను భారత దేశానికి చేర్చింది ఎయిర్ ఇండియా. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు ప్రజలను క్షేమంగా కాపాడిన ఏకైక సంస్థ ఎయిర్ ఇండియా.

గతంలో అధికారంలో వున్న కాంగ్రెస్, నేడు అధికారంలో వున్న బిజెపి లు పోటీ పడి మరీ ఎయిర్ ఇండియాను ప్రైవేట్‌కు ఇవ్వాలని కుట్ర చేశాయి. ఈ కుట్రలో భాగంగానే 2005లో అవసరం లేకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎయిర్ ఇండియా కంపెనీకి 68 బోయింగ్ విమానాలు, 43 ఇండియన్ ఎయిర్‌బస్ విమానాలు కొనుగోలు చేయించింది. ఆనాడు ఎయిర్ ఇండియా వార్షిక ఆదాయం రూ.7 వేల కోట్లు మాత్రమే వున్నా విమానాల కొనుగోలుకు రూ.50 వేల కోట్లు ఖర్చు చేయించింది. అవసరం లేకపోయినా విమానాలు కొనడం వల్ల నష్టాలు రావడం ప్రారంభమయ్యాయి. 2006 సంవత్సరం లోనే రూ.10 వేల కోట్ల నష్టాలు చవిచూసింది. ఈ నష్టాలు పెరిగి రూ.67 వేల కోట్ల అప్పుల ఊబిలో దింపడానికి కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణం. ప్రభుత్వ రంగం లోని విమాన రంగాన్ని బలహీనపర్చడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. నష్టాలు వస్తున్నాయనే సాకుతో ఎయిర్ ఇండియా (విదేశాలకు వెళ్ళే విమానాలు మరియు స్వదేశాల్లో తిరిగే ఇండియన్ ఎయిర్‌లైన్స్) లను కలిపివేసింది. రెండు విమాన కంపెనీలను ఒకేసారి ప్రైవేట్ వారికి చౌకగా అమ్మేయాలనే దురుద్దేశంతోటే ఈ మెర్జర్ జరిగింది. ప్రపంచంలో అన్ని దేశాలకు వెళ్ళే అనుమతులు, దిగే ప్రదేశాలకు అనుమతి వున్న ఏకైక కంపెనీ ఎయిర్ ఇండియా. ఎయిర్ ఇండియాకు వున్న ల్యాండింగ్ ప్రదేశాల విలువే సుమారు రూ.18 వేల కోట్లకు ఉంటుంది. అంటే ఒక్క శాతం కంటే తక్కువ విలువకు ఎయిర్ ఇండియాను అమ్మిందని ఆర్థికవేత్తల విశ్లేషణ. 2017లో పి.ఎం.ఓ ఆఫీసు సలహాతో నీతి ఆయోగ్ ఎయిర్ ఇండియా అమ్మకానికి తెర లేపింది. ఎయిర్ ఇండియా వాటాల్లో 76 శాతం రూ.49 వేల కోట్లకు అమ్ముతామని, మిగిలిన 24 శాతం తమ వాటాగా ఉంచుకుంటామని కేంద్ర ప్రభుత్వం 2018లో ప్రకటించింది. ప్రైవేట్ కంపెనీలు కుమ్మక్కై ఎవరూ కొనడానికి ముందుకు రాలేదు. దానితో కేంద్రం తన నిర్ణయాన్ని మార్చుకుని నూరు శాతం వాటాలు అమ్మడానికి సిద్ధమైంది. కార్పొరేట్లకు అనుకూలంగా వారు పాడిందే బిజెపి పాట అని ఎయిర్ ఇండియా అమ్మకంలో రుజువైంది. టాటా కంపెనీ విమాన సర్వీసులను నడపడంలో విఫలమైందనేది గత చరిత్ర. నేడు కూడా టాటా కంపెనీ కొన్ని విమాన సర్వీసులు నడుపుతున్నది. విస్తారా (సింగపూర్‌తో కలిసిన జాయింట్ వెంచర్ 51.49 శాతం వాటాలు), ఎయిర్ ఏసియా ఇండియా అనే కంపెనీల్లో 84 శాతం వాటాలున్నాయి. కాని ఈ కంపెనీలు అంత గొప్పగా నడవడం లేదని అందరికీ తెలుసు. అలాగే టాటా కంపెనీ దేశంలో పెద్ద పెట్టుబడిదారుడు. స్వాతంత్ర్యానికి ముందు నుంచి వందల కంపెనీలకు ఆధిపత్యం వహిస్తున్నారు. తమ కంపెనీల్లో యూనియన్ లేకుండా చేయడంలో ఘనాపాటి. టాటా స్టీల్ కంపెనీల్లో మొట్టమొదటి యూనియన్ స్థాపించింది సుభాష్ చంద్రబోస్. ఆ యూనియన్‌ను లేకుండా చేయడానికి టాటా కంపెనీ సర్వ ప్రయత్నాలు చేసింది. కార్మికుల సభ జరుగుతుండగా లారీతో వారి పైకి తొక్కించింది. పెట్టుబడిదారుల్లో తేడాలుంటాయని అనుకోవడం పొరపాటు. ఎయిర్ ఇండియాలో కార్మికులు సమ్మెలు చేస్తే ఎక్కువ జీతాలు వచ్చే ్కటలట్లు, ఎయిర్ హోస్టెస్‌లు సమ్మె చేస్తున్నారని వారికి వ్యతిరేకంగా ప్రభుత్వం ప్రకటనలు చేసింది. శ్రీశ్రీ చెప్పినట్లు 'గనిలో, వనిలో, కాలేజీల్లో, కారా?నాల్లో శ్రమించే వారంతా శ్రమజీవులే''. విమానాల్లో పని చేసేవారు కూడా శ్రామికులే కాని పెట్టుబడిదారులు కారు. అత్యంత నైపుణ్యం కలిగిన వీరికి వుండవలసిన ఉన్నత జీతాలు, సౌకర్యాలు కరువైనప్పుడు పోరాడక తప్పదు. కాని నేడు ఏ ప్రైవేట్ విమాన సంస్థలోను యూనియన్లను అనుమతించకపోవడం ప్రభుత్వ, కార్పొరేట్ అనుకూల విధానాలకు అద్దం పట్టినట్లుగా వుంది. దేశ సంపదను ప్రైవేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మడం బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానం. ఎయిర్ ఇండియాను అమ్మడం ద్వారా వారి విధానం పూర్తిగా అర్థమౌతున్నది. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ అమ్ముతాం లేదా మూసివేస్తాం అనే విధానం కార్పొరేట్ కంపెనీలకు కల్పతరువుగా మారింది. ఈ అమ్మకాలను బిజెపి ప్రభుత్వం అన్ని రంగాలకు విస్తరిస్తున్నది. 400 రైల్వే స్టేషన్లు, 90 పాసింజర్ రైళ్లు, 1400 కి.మీల రైల్వే ట్రాక్, 265 గూడ్స్ షెడ్లు అమ్మకానికి పెట్టింది. 25 ఎయిర్ పోర్టులు, 262 పవర్‌గ్రిడ్ సబ్‌స్టేషన్లు, 120 బొగ్గు గనుల నిక్షేపాలు రాబోయే నాలుగు సంవత్సరాల్లో అమ్ముతామని ప్రకటించింది. మన రాష్ట్రానికి విభజన చట్టం లోని ఏ ఒక్క హామీ అమలు కాకపోయినా రాష్ట్రం లోని ఏకైక భారీ పరిశ్రమ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టింది. 26,700 కి.మీ జాతీయ రహదారి అమ్మకానికి పెట్టింది. ఒకవైపు పెట్రోలియం ధరలు పెంచడమే కాకుండా మరోవైపున రైళ్లు, విద్యుత్ వగైరా అన్ని ఛార్జీలు ఆకాశాన్నంటుతాయి. లక్షల మంది ఉపాధి కోల్పోతారు. రిజర్వేషన్ల అమలు ఉండదు. అన్నిటినీ ప్రైవేట్‌కు అప్పగిస్తే సామాన్య ప్రజలు సర్వం కోల్పోతారు. ఎయిర్ ఇండియా, విశాఖ స్టీల్, విద్యుత్, ఇన్సూరెన్స్, బ్యాంకులు వగైరాలన్నింటి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలి. బిజెపి విధానాలను కార్మిక, కర్షక మైత్రితో తిప్పికొట్టడమే ఏకైక మార్గం. బిజెపి విధానాలను ఓడించడమే ప్రజల సమస్యలకు పరిష్కారం.

# భూటాన్‌తో చైనా చెలిమి!

ఈ ఒప్పందానికి భూటాన్ కట్టుబడి ఉంటే మరోసారి డోక్లాం ఉదంతం పునరావృతమయ్యే అవకాశం లేదు. వర్తమాన ప్రపంచ రాజకీయ పరిణామాల్లో దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ప్రపంచంలో ఎక్కువ దేశాలతో సరిహద్దులను కలిగి ఉన్నది చైనా. వాటిలో మన దేశంతో సహా అనేక దేశాలతో చరిత్ర సృష్టించిన సరిహద్దు వివాదాలు ఉన్నాయి. ఒక్కొక్క వివాదాన్ని చైనా పరిష్కరించుకొనే దిశలో ఉంది. ఆ క్రమంలో ఇదొక కీలక అడుగు. కేవలం ఎనిమిది లక్షల లోపు జనాభా ఉన్న భూటాన్‌తో సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకొనేందుకు చైనా ఒక ముఖ్యమైన ఒప్పందం చేసుకుంది. చైనా–భూటాన్–భారత్ త్రికోణ కూడలికి దగ్గరలో నాలుగు సంవత్సరాల నాడు తీవ్ర వివాదంగా మారిన డోక్లాం ప్రాంతం ఉంది. అది ప్రస్తుతం చైనా ఆధీనంలో ఉన్నప్పటికీ భూటాన్ తనదిగా చెబుతోంది. దానితో పాటు మరికొన్ని ప్రాంతాలు కూడా ఆ రెండు దేశాల మధ్య వివాదాస్పదంగా ఉన్నాయి. ఆ ప్రాంతంలో రోడ్డు, ఇతర నిర్మాణాలు చేసేందుకు 2017లో చైనా ప్రయత్నించినపుడు మన సైన్యాలు అడ్డుకున్నాయి. డెబ్బై మూడు రోజుల పాటు ఆ వివాదం కొనసాగింది. రోడ్డు నిర్మాణాన్ని చైనా నిలిపివేసిన తరువాత సద్దుమణగింది. వేస్తున్న రోడ్డును ఆపివేసింది తప్ప చైనా ఆ ప్రాంతంలోనే అప్పటి నుంచీ కొనసాగుతోంది. సిక్కిం వైపు నుంచి నిర్ధారిత సరిహద్దు నుంచి 2017 జూన్ 18న భారత సైన్యం తమ భూభాగంలోకి ప్రవేశించి అతిక్రమణకు పాల్పడిందని అప్పుడు చైనా విమర్శించింది. మూడు దశలుగా లేదా మూడంచెలలో వివాదాలను పరిష్కరించుకొని రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకోవాలన్నది ఒప్పందం. ఇందుకు సంబంధించిన వివరాలు ఇంకా వెల్లడి కావాల్సి వుంది. దీని గురించి ఎవరికి వారు తమ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యాఖ్యానించారు. వివాదం ఉన్న వాటిలో డోక్లాంను తమకు అప్పగిస్తే దానికి బదులు ఇతర ప్రాంతాల మీద హక్కును వదులుకుంటామని చైనా చెబుతోంది. భూటాన్ మొత్తం విస్తీర్ణం 38 వేల చదరపు కిలోమీటర్లు, నాలుగు వందల కిలోమీటర్ల మేరకు చైనాతో సరిహద్దును కలిగి ఉంది. రెండు దేశాల మధ్య వివాదాస్పద ప్రాంతం 765 చదరపు కిలోమీటర్లు. త్రికోణ కూడలి ఇటు మన దేశానికి చైనాకు ప్రాధాన్యత కలిగినవే. మన ప్రధాన భూభాగం నుంచి ఈశాన్య రాష్ట్రాలను కలిపే ప్రాంతం కూతవేటు దూరంలో ఉంది. పరస్పరం అనుమానాలు ఉన్నందున డోక్లాం చైనా ఆధీనంలో ఉండేందుకు మన దేశం అంగీకరించటం లేదు. భూటాన్ విషయానికి వస్తే అటు చైనా ఇటు మన దేశంతో దానికి భద్రతాపరమైన ముప్పు ఉందని భావించటం లేదు. మన దేశం–భూటాన్ మధ్య ఒక చిత్రమైన ఒప్పందం ఉంది. తరువాత అది అనేక మార్పులకు లోనైంది. 1949 ఆగస్టు 8న కుదిరిన స్నేహ ఒప్పందం ప్రకారం అంతర్గత వ్యవహారాలలో ఎవరూ జోక్యం చేసుకోకూడదు. 1958లో నాటి ప్రధాని నెహ్రూ భూటాన్ సందర్శించిన తరువాత పార్లమెంటులో ఒక ప్రకటన చేస్తూ భూటాన్ మీద ఎవరైనా దురాక్రమణకు పాల్పడితే అది భారత్ మీద జరిపినట్టే పరిగణిస్తామని ప్రకటించారు. 2007లో 1949 నాటి ఒప్పందాన్ని నవీకరించారు. అంతకు ముందు భూటాన్ సరిహద్దు సార్వభౌమత్వం గురించిన విదేశాంగ విధానంలో భారత మార్గదర్శనం చేయాలని ఉన్న అంశాన్ని తొలగించారు. ఆయుధ దిగుమతులకు కూడా భారత అనుమతి అవసరం లేదని సవరించారు. ఒప్పందంలో ఈ మార్పులు జరిగినప్పటికీ మన దేశం మీద భూటాన్ అనేక అంశాలలో ఆధారపడటం వంటి కారణాలతో ప్రభావితమైంది. సరిహద్దులతో సహా భూటాన్ పూర్తి సార్వభౌమత్వ దేశంగా ఉన్నట్లు చైనాతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రపంచానికి స్పష్టంగా తెలియచేసింది. ఈ కారణంగానే కావచ్చు. లేదా వివరాలు పూర్తిగా వెల్లడికానందున గానీ భారత్ ఆచితూచి స్పందించింది. చైనా–భూటాన్ మధ్య అవగాహన కుదిరినప్పటికీ అది సజావుగా ముందుకు పోతుందా అన్న అనుమానాలు ఉన్నాయి. ఒప్పందం గురించి మన విదేశాంగశాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చీ స్పందిస్తూ 'అవగాహన కుదిరినట్లు గమనించాము. 1984 నుంచి రెండు దేశాలు సరిహద్దు గురించి సంప్రదింపులు జరుపుతున్నాయి. మనమూ చైనాతో సంప్రదింపుల్లోనే ఉన్నాం' అని క్లుప్తంగా స్పందించారు. భారత్‌కు తెలియచేయకుండా భూటాన్ ఒప్పందం చేసుకుందా అన్న ప్రశ్నకు బాగ్చీ స్పందించలేదు. తమ సరిహద్దు చర్చలకు ఇది నూతన ఉత్సాహాన్నిస్తుందని, విజయవంతంగా ముగుస్తుందనే ఆశాభావాన్ని భూటాన్ వ్యక్తం చేసింది. అమెరికా పంచన చేరి చైనాను నిలువరించాలని, సరిహద్దు వివాదాలను ఆయుధమయం కావించాలని చూస్తున్న నరేంద్రమోడీ ప్రయత్నాలకు పెద్ద దెబ్బ అని చైనా టీవీ సిజిటిఎన్ పేర్కొన్నది. భూటాన్‌ను తన చెప్పుచేతల్లో ఉంచుకొనేందుకు అంతర్జాతీయ సంబంధాలు పెట్టుకోకుండా మన దేశం నిలువరించిందనే విమర్శలను చైనా చేసింది. గతంలో భూటాన్ తరఫున సరిహద్దు సమస్యను తమతో చర్చించాలని భారత్ ప్రతిపాదించిందని అది విఫలం కావటంతో భూటాన్ మీద ఒత్తిడి తెచ్చినట్లు చైనా పత్రిక గ్లోబల్ టైమ్స్ రాసింది. ఈ ఒప్పందానికి భూటాన్ కట్టుబడి ఉంటే మరోసారి డోక్లాం ఉదంతం పునరావృతమయ్యే అవకాశం లేదు. వర్తమాన ప్రపంచ రాజకీయ పరిణామాల్లో దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ప్రపంచంలో ఎక్కువ దేశాలతో సరిహద్దులను కలిగి ఉన్నది చైనా. వాటిలో మన దేశంతో సహా అనేక దేశాలతో చరిత్ర సృష్టించిన సరిహద్దు వివాదాలు ఉన్నాయి. ఒక్కొక్క వివాదాన్ని చైనా పరిష్కరించుకొనే దిశలో ఉంది. ఆ క్రమంలో ఇదొక కీలక అడుగు. నాలుగు వందల కిలోమీటర్ల సరిహద్దు కలిగిన ఒక్క భూటాన్‌తో తప్ప మిగిలిన అన్ని దేశాలతో దౌత్య సంబంధాలను కలిగి ఉంది. అయితే భూటన్‌కు ఐరాస భద్రతా మండలి లోని ఏ ఒక్క శాశ్వత సభ్య దేశంతో కూడా సంబంధాలు లేవు. ఇదొక విచిత్రమైన స్థితి. ఈ ఒప్పందంతో చైనాతో సంబంధాలు ఏర్పడితే పెనుమార్పులేమీ సంభవించవుగానీ అమెరికా దాని కుట్రలకు పెద్ద ఎదురుదెబ్బ అవుతుంది.



# రాష్ట్రాన్ని పర్యాటక హబ్ గా తీర్చిదిద్దుతాం: ఏపి టిడిసి చైర్మన్ ఏ.వరప్రసాద్ రెడ్డి

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి ,అక్టోబర్ 25:దేశ విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్ను టూరిజం హబ్ గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ ఏ . వరప్రసాద్ రెడ్డి అన్నారు . ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్కు నియమితులైన 12 మంది డైరెక్టర్లు విజయవాడ బెర్మ్ పార్క్ లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపి టూరిజం కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టరు సత్యనారాయణ ఛైర్మన్ డా . ఆరిమండ వరప్రసాద్ రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేయించారు . ఈ సందర్భంగా ఛైర్మన్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలో హోటళ్లు , రిస్సార్టు , బోటింగ్ , కాన్ఫరెన్స్ హాల్స్ పర్యాటకులకు ఆకర్షణీయమైన టూరిజం ప్యాకేజీలను అందిస్తున్నట్లు తెలిపారు . రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ . జగన్మోహనరెడ్డి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత ప్రాధాన్యత కలిగిన పర్యాటక రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఆశయాలకు అనుగుణంగా టూరిజం కార్పోరేషన్ డైరెక్టర్లు కృషిచేయాలన్నారు . సంస్థ మేనేజింగ్ డైరెక్టరు సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ రాష్ట్రంలోని 13 ప్రాంతాలలో




పర్యాటక కేంద్రాలను ఏర్పాటు చేసి 52 పడవలతో బోటింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు . దిండి వద్ద రెండు హౌస్ బోట్లు , బొర్రాగుహలు , బెలం గుహలు , తదితర 5 ప్రదేశాలలో పర్యాటకులను ఆకర్షించేలా అధునాతన సౌండ్ అండ్ లైటింగ్ సిస్టమ్ నిర్వహిస్తున్నామన్నారు . పర్యాటకరంగాన్ని మరింత అభివృద్ధి చేయడంలో డైరెక్టర్లు కృషి చేయాలని ఆయన కోరారు .. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్లుగా నెల్లిమర్ల నియోజకవర్గంకు చెందిన ఆర్ . శ్రీనివాసరావు విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంకు చెందిన ఆర్ . రేవతి తూర్పు నియోజకవర్గంకు చెందిన కె . శ్రీలక్ష్మి గుడివాడ నియోజకవర్గానికి చెందిన యస్ . సత్యనారాయణ గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన పఠాన్ జమీరా బేగం బద్వేలు నియోజకవర్గానికి చెందిన యస్ . అల్లాభాషా జమ్మలమడుగు నియోజకవర్గానికి చెందిన యల్ . జయన్న పోడూరు నియోజక వర్గానికి చెందిన వి . సాయి కిషోర్ రెడ్డి పులివెందుల నియోజకవర్గానికి చెందిన బి.ప్రవీణ్ కుమార్ రెడ్డి , నందికొట్కూరు నియోజకవర్గానికి చెందిన కె.లక్ష్మీదేవి అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన బి . జాహ్నవి తంబళ్లపల్లి నియోజక వర్గానికి చెందిన యం . భాస్కరరెడ్డి లు డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేశారు . కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిడ్జి ఆఫ్ హోప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ఏలూరు అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు బ్రిడ్జి ఆఫ్ హోప్ చారిటబుల్ ట్రస్ట్ ఆద్యార్యంలో రె..పా. తోట జోసప్ పాదర్ మరియు వారి బృందం తోట ఆంతోని జి పేతురు యాపిల్ సంస్థ వారి సహాయంతో 60 మందికి న్యూట్రిషన్ ఇవ్వడం జరిగింది అనంతరం బోజన సదుపాయం కూడ ఏర్పాటు చేశారు. వారిని ఉద్దేశించి పాదర్ మాట్లాడుతు ఆరోగ్యంగా ఉండాలని' ఆరోగ్యంగా ఆనందంగా మానసిక ఉల్లాసం గా ఉండాలని అందుకు తన వంతు చిన్న సహాయం చేశారని వివరించారు.

## టీడీపీని ప్రజలు తిరస్కరించారు: ఎంపీ విజయసాయిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

దాంతో అప్రజాస్వామికంగా, అక్రమంగా ఆర్టికల్ 356 ఉపయోగించాలని డిమాండ్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సీఎంపై బోసిడికె అని టీడీపీ నేత బూతులు మాట్లాడారన్నారు. అనేక మంది టీడీపీ నేతలు ఏ మాత్రం సంకోచించకుండా తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని విజయసాయిరెడ్డి విమర్శించారు.

## చిన్న పిల్లల ఆసుపత్రి నిర్మాణానికి స్థల పరిశీలన

**వెంటనే కన్సల్టెంట్లను నియమించుకోవాలని ఈవో ఆదేశం**

తిరుపతి ,ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ పద్మావతి చిన్న పిల్లల ఆసుపత్రి భవన నిర్మాణం కోసం టీటీడీ ఈవో డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి సోమవారం స్థల పరిశీలన జరిపారు. రుయా ఆసుపత్రి వెనుక వైపు గల ఖాళీ స్థలాన్ని పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన భూమి స్వాధీనం చేసుకోవడానికి అధికారిక ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కన్సల్టెంట్లను నియమించుకుని భూమి చదును, డిజైన్ల లాంటి కార్యక్రమాలు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జేఈవో శ్రీ వీర బ్రహ్మం, చీఫ్ ఇంజినీర్ శ్రీ నాగేశ్వరరావు, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీ మల్లిఖార్జున, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ భారతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆక్వా రైతులకు రొయ్యల మేత పంపిణీ



బంటుమిల్లి అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని సూరంపూడి రైతు భరోసా కేంద్రం వద్ద ఆక్వా మరియు వ్యవసాయ రైతులకు రొయ్యల మేత ఎరువులు పురుగు మందులు పంపిణీ చేశారు 20 శాతం సబ్సిడీపై రొయ్యల మేత అందిస్తున్నట్లు ఫిషరీస్ అధికారి నవీన్ తెలియజేశారు ఈ రొయ్యల మేత సర్పంచ్ భర్త రేవు గోపాలకృష్ణ చేతులమీదుగా అందించారు ప్రతి ఒక్కరూ రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి అర్జ నీ నాగరాజు వార్డు సభ్యులు నాంచారయ్య ఆక్వా రైతులు తదితరులు పాల్గొన్నారు

## టీటీడీ 2022 క్యాలెండర్లు విడుదల చేసిన టిటిడి సూపరింటెండెంట్



విజయవాడ అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: ఎక్కువ మంది భక్తులు ఇష్టపడే క్యాలెండర్ శ్రీవారి టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం)క్యాలెండర్ ను టీటీడీ దేవస్థానం విజయవాడ సూపరింటెండెంట్ ఎన్ .శోభారాణి విడుదల చేశారు. సోమవారం సూర్యారావు పేటలోని టిటిడి కళ్యాణ మండ తిరుమల తిరుపతి దేవస్థానం క్యాలండర్ ఆవిష్కరణ తరువాత సూపరింటెండెంట్ ఎస్,శోభారాణి మాట్లాడుతూ శ్రీవారి భక్తులు అయితే టిటిడి క్యాలెండర్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారని ఏటా వెంటకటేశ్వరస్వామి దేవేరుల ఫొటోలతో ఉన్న క్యాలెండర్ ను ముద్రించి టీటీడీ భక్తులకు విక్రయిస్తుందని తెలిపారు. 2022 ఏడాదికి గాను టీటీడీ కొత్త క్యాలెండర్ ను ముద్రించిందన్నారు. టీటీడీ కళ్యాణ మండపం దేవస్థానం విజయవాడ లోభక్తులకు అందుబాటులోకి వచ్చాయని,ఒక్కో క్యాలెండర్ ధర రూ. 130గా నిర్ణయించినట్టు తెలియజేశారు.

## సెబ్ ఫ్లయింగ్ స్క్వాడ్ సంయుక్త దాడుల్లో మద్యం స్వాధీనం



పొన్నూరు అక్టోబర్25 ప్రజాపాలన ప్రతినిధి: సెబ్ తెనాలి,గుంటూరు ఫ్లయింగ్ స్క్వాడ్ గుంటూరు సంయుక్త దాడుల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యం కేసును స్వాధీనం చేసుకున్నారు. మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ వైన్స్ లో పని చేసే సేల్స్ మెన్ అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు పొన్నూరు సెబ్ ఎస్సై గీతికా తెలిపారు. సదరు సేల్స్ మెన్ ను మద్యాన్ని పొన్నూరు సెబ్ స్టేషన్ కు అప్పచెప్పినట్లు పేర్కొన్నారు. కేసు నమోదుచేశామన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు నెంబర్లకు శిక్షణా తరగతులు




పొన్నూరు అక్టోబర్25 ప్రజా పాలన ప్రతినిధి:ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన వార్డు నెంబర్ల కు పొన్నూరు మండల పరిషత్ కార్యాలయంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో దీప్తి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ భవనం పద్మలీల మాట్లాడుతూ వార్డు నెంబర్లు ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం కల్పించిన దిశానిర్దేశం సూత్రాలను పాటిస్తూ గ్రామాల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది సమన్వయంతో తమ తమ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. వార్డు నెంబర్ల కు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపర్డెంట్ శేషమాంబ, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు





పొన్నూరు అక్టోబర్25 ప్రజాపాలన ప్రతినిధి :పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా సోమవారం పొన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ తో పాటు చింతలపూడి జడ్పీ పాఠశాలలో కరోనా సమయంలో పోలీసుల నిస్వార్థ సేవ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ ఎస్.ఐ. హసీమ్, రూరల్ ఎస్.ఐ. భాగ్యరాజు లు పర్యవేక్షించారు. కరోనా సమయంలో లో పోలీసుల సేవలు వివిధ అంశాలపై వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామని వారు ప్రకటించారు.

## కంటి వెలుగు ఆపరేషన్లకు 35 మంది ఎంపిక



పొన్నూరు అక్టోబర్25 ప్రజా పాలన ప్రతినిధి : డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు ఆపరేషన్లకు మండల పరిధి పెదపాలెం, వల్లభరావు పాలెం గ్రామాలకు చెందిన కంటి రోగులు 35మంది ఎంపికైనట్లు డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు పారామెడికల్ అధికారి జ్ఞాన సుందర్ రావు తెలిపారు. ఆయా గ్రామాలలో కంటి వెలుగు మెడికల్ క్యాంపులు నిర్వహించి అర్హులైన 35 మందిని ఎంపిక చేశామన్నారు. 65 సంవత్సరాల వయసు కలిగిన వారికి కంటి పరీక్షలు నిర్వహించి అర్హులైన వారిని గుంటూరు శంకర కంటి వైద్యశాలకు తీసుకెళుతున్న ట్లు తెలిపారు.

## వ్యాక్సినేషన్ ప్రక్రియ త్వరితగతం చేయాలి



పొన్నూరు అక్టోబర్25 ప్రజా పాలన ప్రతినిధి:వ్యాక్సినేషన్ ప్రక్రియ త్వరితగతం చేయాలని పొన్నూరు మునిసిపల్ కమిషనర్ రాధరెడ్డి సూచించారు. సోమవారం పొన్నూరు మునిసిపల్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణ పరిధిలో వ్యాక్సిన్ వేయించుకొని వారిని గుర్తించి వారికి వ్యాక్సిన్ ఇవ్వాలన్నారు. అలాగే తొలి డోసు వేసుకొని రెండవ డోసు వేయని వారికి సమయానుగుణంగా వ్యాక్సిన్ వేయించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశ ప్రకారం చేయాలన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం... అందరి బాధ్యత: ఆర్డిఓ శీనా నాయక్




కావలి,అక్టోబర్25,ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యములో కావలి రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అధికారులతో సమావేశమయ్యారు,పై సమావేశంలో ఆర్డీవో శీనానాయక్, డీఎస్పీ ప్రసాద్ రావు,మున్సివల్ కమిషనర్ బి. శివారెడ్డి,డిప్యూటీ డియంహెచ్ఓ అధికారులు పాల్గొన్నారు,పై సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం చెయ్యాలని ఇది అందరి బాధ్యత, ప్లాస్టిక్ వాడకం వల్ల కాలుష్యం పెరిగి,వర్షాలు తగ్గి,భూగర్భజలాలు పడిపోయి భవిష్యత్తులో మానవాలికే పెనుప్రమాదం పొంచివుందని దీనిని అరికట్టాలని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు,డీఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులవాడకం వలన భూసారం దెబ్బ తినటం,పశువులు,పక్షులు, జీవనం కష్ట అవుతుందని ప్లాస్టిక్ సంచులు వాడకుండా వస్త్ర సంచులు వాడాలని ఆయన అన్నారు, త్వరలో ప్రజల అవగాహన కొరకు ర్యాలీ జరుగుతుందని ఆయన అన్నారు. మున్సిపల్ కమిషనర్ బి. శివారెడ్డి మాట్లాడుతూ వ్యాపారులకు కొంత సమయం ఇస్తామని మీదగ్గర ఉన్న నిల్వను త్వరగా అమ్ముకోవాలని, లేనిపక్షంలో ఫైన్ వేయాల్సివస్తుందని ఆయన అన్నారు,ఆంధ్ర ప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి టి.శేషయ్య మాట్లాడుతూ పచ్చని పర్యావరణాన్ని విషతుల్యం చేస్తున్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకాన్ని నిషేధించడం మన ఇంటిగుమ్మం నుండే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు,ఆంధ్ర ప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కావలి చైర్మన్ చెంచు నాయుడు,వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జునరావు మాట్లాడుతూ వినియోగించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొనేందుకు చట్టాలు రూపొందించాలని కోరారు, పై కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ బాబు,జలదంకి మహిళా ప్రెసిడెంట్ భానుతేజ, కలిగిరి ప్రెసిడెంట్ మల్లికార్జున్, సెక్రెటరీ బి మాధవరావు కావలి వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రంకు రోడ్డుపై యాక్సిడెంట్ జరిగితే దానికి బాధ్యత మున్సిపల్ కమీషనరే: మద్దాలి సుబ్రమణ్యం



కావలి అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి :కావలి పట్టణంలో చెప్పుకోదగ్గ రోడ్డు ఉంది అంటే అది ట్రంకురోడ్డు మాత్రమే.. మామూలుగా స్థలాలు కబ్జా చేయడం చూస్తుంటాం కానీ కావలిలో మాత్రం ట్రంకురోడ్డు కబ్జాకు గురవుతున్నది.. దీనిని పరిష్కరించాల్సిన మునిసిపల్ కమీషనర్ శివారెడ్డి మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తూ పట్టించుకోకుండా ఉన్నారు. డివైడర్లపై ఇష్టాను సారంగా ఫ్లెక్సీల ఏర్పాటుకు పర్మిషన్లు ఇచ్చేస్తున్నారు కమీషనర్ శివారెడ్డి.. ఓవైపు కావలి ట్రంకురోడ్డు ట్రాఫిక్ జామ్ తో కొట్టు మిట్టాడుతుంటే దానికి తోడు అవతలి వారు ఇవతలకు కనిపించకుండా పెట్టేటువంటి ఫ్లెక్సీల వలన చిన్నపాటి యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ట్రంకురోడ్డులో కనీస జాగ్రత్తలు కూడా తీసుకోకుండా యూ టర్న్ ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వలన ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. మున్సిపల్ అధికారుల చర్యల వలన పోయేది సామాన్య ప్రజల ప్రాణాలే కదా వీళ్ళకేం నొప్పి అంటున్నారు. ఓవైపు పండ్ల బండ్లు రోడ్డుపై విచ్చల విడిగా పార్కింగ్ లేకుండా పెట్టేందుకు పర్మిషన్లు జారీచేస్తూ క్యాష్ చేసుకుంటున్నారు మునిసిపల్ కమీషనర్.. ప్రవేటు వ్యక్తులకు ఫ్రూట్ బండ్లు బాధ్యత ఇవ్వడంతో వాళ్ళు లెక్కలేనన్ని బండ్లు పెట్టుకుని ఒక్కొక బండి వద్ద రోజుకు 30రూపాయల నుండి 50రూపాయల వరకు వసూలు చేస్తున్నారు.. వీళ్ళ స్వలాభం కోసం ప్రజల ప్రాణాలు పణంగా పెట్టడం దారుణంగా భావిస్తూ రోడ్డు మధ్యలో పెట్టిన ఫ్లెక్సీలను తొలగించి ఇకపై ఎవరూ కూడా డివైడర్లపై ఫ్లెక్సీలు పెట్టకుండా నోటీసులు అంటించాలని కోరుతూ అలాగే యూటర్న్ లు తీసుకునే వద్ద బారికేడ్లు పెట్టాలని సూచిస్తున్నాం. త్వరగతిన మునిసిపల్ కమీషనర్ చర్యలు తీసుకొనకపోతే ప్రజలకు అసౌకర్యం కలిగించేలా ట్రంకురోడ్డుపై ఏర్పాటు చేసినటువంటి ఫ్లెక్సీలు, పండ్ల బండ్ల యొక్క చిత్రాలు తీసుకుని పై అధికారులను ఆశ్రయిస్తామని మద్దాలి సుబ్రమణ్యం ఓ ప్రకటనలో తెలిపారు..

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి: చీఫ్ సెక్రటరీ సమీర్ శర్మ




మచిలీపట్నం,ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 25 , 2021 : రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్రమ మద్యం, నాటుసారా తయారీ తదితర అసాంఘిక కార్యకలాపాలపై పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ జిల్లా కలెక్టర్లను, ఎస్పీలను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయం నుంచి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్సు నిర్వహించారు. అక్రమ మద్యం నిర్మూలన, జీఎస్టీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అక్రమ మద్యం, నాటు సారా తయారీ, అమ్మకాలను పూర్తిస్థాయిలో అడ్డుకోవాలన్నారు. పదేపదే నేరాలకు పాల్పడుతున్న వారిని బైండోవర్ చేయడంతో పాటు పీడీ చట్టం కింద కేసులు నమోదు చేసి అక్రమ మద్యం రవాణా, సారా తయారీ, అమ్మకాల నిర్మూలనకు జిల్లా స్థాయిలో పటిష్ట చర్యలు చేపట్టాలని సీఎస్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కృష్ణాజిల్లా కలెక్టర్ జె. నివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) డా. కె. మాధవీలత , జిల్లా ఎస్పీ సిద్ధార్ధ్ కౌశిల్ , స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ మోకా సత్తిబాబు, ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు



## ఇరిగేషన్ శాఖ సమావేశం

## నిర్వహించకపోవడం విడ్డూరం: కండ్లగుంట

కావలి అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి :రైతులకు నీరు విడుదల పై ఇరిగేషన్ శాఖ సమావేశం ఒకటి కూడా నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కండ్లగుంట మధుబాబు నాయుడు అన్నారు.సోమవారం టిడిపి డివిజనల్ కార్యాలయం లో మధు బాబు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సర కాలం నుండి జిల్లాలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉండి కూడా రైతుల పంట పొలాలకు నీరు విడుదల విషయమై ఇరిగేషన్ శాఖ సమావేశం ఒకటి కూడా నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రి ఆ శాఖపై కాకుండా తేల్చుకుందాం రా, చూసుకుందాం, తొడగొట్టడం ప్రశ్నిస్తే వారిని కొట్టడం ఎప్పుడు లేని ఆనవాయితీని తీసుకొని రావడం సిగ్గుచేటు అన్నారు. జనాగ్రహ దీక్ష చేపట్టిన ముఖ్యమంత్రి ఆగ్రహం ప్రభుత్వంపై ఉందని, జనాలు ఎవరిపై ఆగ్రహంగా ఉన్నారన్నది రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసు అని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రం లోని ధరలను వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలపై పెట్రోల్ , నిత్యావసర సరుకుల ధరలు పెంచి నడ్డి విరుస్తున్నారని అన్నారు. ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. . ఈ కార్యక్రమంలో మొగిలి కల్లయ్య, కాకి ప్రసాదరావు, దావులూరి దేవకుమార్, వెంకయ్య ప్రభాకర్ రావు, రవీంద్రనాథ్, రవి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అందని జగనన్న విద్య దీవెన

2019 లో పరీక్షల్లో ఉత్తీర్ణులైన ఇంతవరకు సర్టిఫికెట్లు ఇవ్వని విద్యాసంస్థలు 2018- 2020 సంవత్సరాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన విద్యార్థులకు ఇంతవరకు స్కాలర్షిప్ మరియు బోధన రుసుములు సంక్షేమ శాఖ చెల్లించలేక పోవడం వలన చాలా మంది విద్యార్థుల భవిష్యత్ అంధకారంగా మారనున్నది. 2020 లో పరీక్షలలో ఉత్తీర్ణులైన ఇంతవరకు సర్టిఫికెట్లు కళాశాలలోనే ఉండడంతో తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. ఏదైనా చిన్నపాటి కొలువులో చేరుదామని అనుకున్నా వీరు ఉత్తీర్ణులైనట్లు ఒరిజినల్ సర్టిఫికెట్లు లేకపోవడం వలన ఏ ఇంటర్వ్యూ కు హాజరు కాలేక పోతున్నారు. ప్రభుత్వ కళాశాలలు, ఎయిడెడ్ కళాశాల, చివరికి విశ్వవిద్యాలయాలలో వీరి సర్టిఫికెట్లు బధ్రపరచలేక అక్కడ ఉన్న సిబ్బంది సతమతమవుతున్నారు. అందరూ చదవాలి, అందరూ ఆర్థికంగా ఎదగాలి అని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నేడు పూర్తి విడ్డూరంగా మాట్లాడుతున్నారు. ఉన్నత విద్య - ఉచితంగా మారుస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ఉత్తిత్తి విద్యా మార్చిందని విద్యార్థులు వాపోతున్నారు. కరోనా మూలాన చాల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోయారు, ఇప్పుడు ఫీజు కట్టమంటే ఎక్కడి నుంచిహా తెచ్చి కట్టాలి విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. కొన్ని విద్యాసంస్థలుహా మూసివేశారు, విద్యార్థులు తమ సర్టిఫికేట్ల కోసం ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి.హా హొతక్షణమే విద్యార్థుల సంబంధించిన అన్ని రకాల సర్టిఫికెట్లు విడుదల చేయాలి అలాగే వారికి రావాల్సిన స్కాలర్షిప్ బకాయిలు చెల్లించాల్సిన అవసరంహా ఉందని పూలే అంబేద్కర్ రాజనీతి సమితి జిల్లా అధ్యక్షులు బాయినేనిహా నాగేంద్ర ప్రసాద్, విద్యార్థి సంఘం నాయకులుహా షేక్ ఖాదిర్, నవీన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# రైతుల పై అవంతిక కంపెనీ దౌర్జన్యం

### ఆర్డీఓకు వినతిపత్రం అందజేసిన గ్రామస్థులు



కావలి అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి : బోగోలు మండలంలోని జువ్వలదిన్నె గ్రామంలో అవంతిక కాంట్రాక్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రైతుల భూములను దౌర్జన్యం లాక్కునేందుకు రైతులను బెదిరిస్తున్నారని ఆర్. డి. ఓ కు గ్రామస్తుల ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ జువ్వలదిన్నె గ్రామంలో394. 80(మూడు వందల తొంభై నాలుగు ఎకరాల యనభై సెంట్లు) భూమి ఉన్నది.సర్వేనెం.314 పక్కనే ఉన్న పేద రైతులను గడిచిన సంవత్సర కాలంగా,భయబ్రాంతులకు గురి చేస్తున్నారు.పోలీసులను రైతుల ఇళ్లవద్దకు వంపి,కేసులు పెడతామంటూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారు.అవంతిక కంపెనీ వారు,ఎకరా, అర ఎకరా ఉన్న చినా రైతుల పొలాల్లోకి అక్రమంగా ప్రవేశించి,ఆక్రమణకు పాల్పడుతున్నారు.రైతులకు పట్టాలు ఉన్నప్పటికీ మమ్మల్ని ఎవరూ, ఏమి చేయలేరంటూ మాట్లాడుతున్నారు. కంపెనీ వారికి వత్తాను పలుకుతూ,సర్వేయర్ రైతులకు నోటీసులిచ్చి ఇబ్బంది పెడుతుంన్నారు. ఇప్పటికే అనధికారికంగా,కంపెనీకు సంబంధము లేని భూములను ఆక్రమించుకుని అనుభవిస్తున్నారు. కంపెనీవారి కన్ను పేదరైతుల భూముల మీద పడింది.కొంతమంది అధికారులను వారిచేతిలో పెట్టుకుని,చుట్టుపక్కల రైతులపై దౌర్జన్యం చేస్తున్నారు.పోలీస్ స్టేషన్ లో అక్రమ కేసులు పెట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈనేపథ్యంలో అవంతిక కంపెనీవారి దౌర్జన్యాలపై కావలి ఆర్డిఓ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశామని అన్నారు. ఆర్డిఓ పరిశీలించి, న్యాయం చేస్తామని చెప్పారు. పోలీసు వారితో కూడా మాట్లాడుతామని,ఎవరూ భయపడవద్దని చెప్పారు.ఇప్పటికే కంపెనీవారు భూములకు సరైన పన్ను చెల్లించడం లేదని,అనుమతి లేకుండా అనధికారికంగా నిర్మించిన భవనాలు నిర్మించారన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ రైతులు కిరణ్, కొండయ్య, సురేష్,నాగయ్య ,శ్రీను,సురేంద్ర, రాజా తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ క్రియాశీలక రాజకీయాల్లోకి డీఎల్

కడప, అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: కడప జిల్లాకు చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి మళ్లీ రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు. నాటి సీఎం కిరణ్కుమార్రెడ్డిపై తిరుగుబాటు జెండా ఎగురవేసి, క్యాబినెట్ నుంచి తవలగించబడిన డీఎల్ ఒకప్పుడు సంచలన రాజకీయనేత. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ వివేకానందరెడ్డికి మద్దతునిచ్చిన తర్వాత డీఎల్.. సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఇటీవలి స్థానిక సంస్థల ఎన్నికల్లో తన అనుచరులకు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సీట్లు ఇవ్వకపోవటంతో, ఆగ్రహించిన డీఎల్ వారిని ఇండిపెండెంట్లుగా నిలబెట్టారు.చివరకు తన సొంత గ్రామంలో కూడా, తాను సిఫార్సు చేసిన వారికి సీట్లు ఇవ్వని వైనం ఆయనకు మనస్తాపానికి గురిచేసింది. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి నిలబెట్టిన అభ్యర్థులపై చాలాచోట్ల డీఎల్ వర్గీయులే గెలవడంతో, ఎమ్మెల్యే వర్గీయులు డీఎల్కు వ్యతిరేకంగా ప్రెస్మీట్లు నిర్వహించారు. ఈ అంశాలపై సీఎం జగన్తో చర్చించేందుకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. అపాయింట్మెంట్ ఇవ్వలేదు.ఇదంతా అవమానంగా భావించిన డీఎల్, అప్పటినుంచి పార్టీకి దూరంగానే ఉంటూ వచ్చారు.నిజానికి గత అసెంబ్లీ ఎన్నికల ముందు టీడీపీలో చేరతారన్న ప్రచారం జరిగింది. ఆ మేరకు చంద్రబాబు ఆయనతో భేటీ అయ్యారు. చివరకు నిధుల అంశం కూడా మాట్లాడుకున్నారు. అయితే చివరిలో నాటి టీటీడీ చైర్మన్ సుధాకర్ యాదవ్కే టికెట్ ఇవ్వడంతో, టీడీపీలో చేరాలనుకున్న ఆలోచన విరమించుకున్నారు. నాటి నుంచి నేటి వరకూ డీఎల్ పేరు రాజకీయాల్లో ఎక్కడా వినిపించలేదు.అయితే కరోనాకు ముందు మైదుకూరు నియోజకవర్గంలోని తన అనుచరులతో భేటీ నిర్వహించిన ఆయన పాదయాత్రకు సిద్ధమయినట్లు ఆయన అనుచరులు అప్పట్లో చెప్పారు. మండలాలు, గ్రామాల వారీగా కమిటీలు వేసి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని నిర్ణయించారు. అయితే కరోనా తీవ్రత వల్ల ఆయన ఆలోచన వాయిదా వేసుకోవలసి వచ్చింది. ఎన్నికల వరకూ ఏ పార్టీలో చేరకుండా, అప్పటివరకూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రభుత్వంపై పోరాడాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.మళ్లీ ఇప్పుడు తాను క్రియాశీల రాజకీయాల్లో అడుగుపెట్టబోతున్నానని ఆయనే ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తానని, అయితే ఏ పార్టీ అనేది ఇప్పుడే చెప్పనన్న డీఎల్.. వైసీపీ సర్కారుపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ప్రధానంగా అన్ని శాఖల ప్రెస్మీట్లు నిర్వహిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డినుద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంత్రులను డమ్మీలుగా అభివర్ణించిన డీఎల్ ఏమన్నారంటే..2024 ఎన్నికల్లో పోటీ చేస్తా . ఏ పార్టీ తరపున పోటీ చేస్తానన్నది ఇప్పుడే చెప్పలేను. ప్రతిభ ఆధారంగానే పార్టీ టికెట్ వస్తుంది. రాష్ట్రంలో మంత్రులు డమ్మీలుగా మారిపోయారు.రెడ్ల ప్రభుత్వం రావాలని కోరుకున్న వారందరికీ తగిన బుద్ధి వచ్చింది. రాష్ట్రంలో దురదృష్టకరమైన పరిస్థితి నెలకొంది. వ్యవసాయం సంక్షోభంలో పడిపోయింది. రైతును పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. దొంగ ఆయిల్ వ్యాపారం చేసే అంబటి కృష్ణారెడ్డికి వ్యవసాయ శాఖలో సలహాదారుడి పదవి. తప్పు చేసిన వాడు తప్పకుండా జైలుకు పోతాడు. పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసే కౌలు రైతు కరువయ్యాడు. నా సొంత పొలాన్ని కౌలుకు ఇద్దామనుకున్నా ఎవరూ ముందుకు రావడం లేదు.సొంత ఖజానా నింపుకోవడమే ధ్యేయంగా పాలకులు పని చేస్తున్నారు. రాష్ట్రంలో ఏ శాఖ మంత్రి ఆ శాఖకు సంబంధించి ప్రెస్ మీట్ పెట్టడం లేదు.దారినపోయే వారందరూ ప్రెస్ మీట్ లు పెడుతున్నారు.ప్రభుత్వం ఇచ్చే ఐదు వందలు, వెయ్యికి ఆశపడి ఎవరు బ్రతక వద్దు. సొంతంగా సంపాదించుకోవడం నేర్చుకోండి. సమాజంలో జరుగుతున్న అక్రమాలపై పాలకులను మీడియా ప్రశ్నించాలి. ప్రశ్నించుకుంటే అధోగతి పాలవుతుంది. భూములు ఆక్రమించుకోవడం ఖజానా నింపుకోవడమే పాలకులు పని. రాష్ట్ర పరిస్థితి, భావితరాల గురించి ఎవరు ఆలోచన చేయడం లేదు. పేదల బియ్యాన్ని 70 శాతం ప్రజలు తినకుండా అమ్ముకుంటున్నారు. సబ్సిడీ ని డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ సిస్టం ద్వారా అందించడం ఉత్తమం.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు కాగా పొలిటికల్ రీఎంట్రీపై డీఎల్తో మాట్లాడగా.. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలే తాను మళ్లీ యాక్టివ్ కావలసిన అవసరాన్ని సృష్టించాయని వ్యాఖ్యానించారు. "ఏందయ్య.. మీరు ఇన్నాళ్ల నుంచీ మమ్మల్ని చూస్తున్నారు. ఎప్పుడైనా అన్ని శాఖల తరఫున ఒకడే మాట్లాడటం మీరెప్పుడైనా చూశారా? ఇప్పుడేందిది? అందరి తరఫున సజ్జల మాట్లాడతాడా? ఆయనకేం తెలుసు? అడిగేవాడు లేడా? మంత్రులు సిగ్గుపడాల్సింది పోయి ఆయన పక్కన కూర్చుంటారా? మొన్న ఉండవల్లి ప్రెస్మీట్ చూశా. ఏంది అప్పులు చేయడం మంచిదేనా? ఎవడబ్బసొమ్మని చేస్తారు? ఎవరు తీరుస్తారని చేస్తారు? రాష్ట్రంలో అరాచక పరిస్థితులు చూస్తున్నాం. వాటిని చూసూ ఉండలేకపోతున్నా. చాలామంది మీలాంటి వాళ్లు మౌనంగా ఉండటం మంచిదికాదని నన్ను అడుగుతున్నారు. ఈ రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. మేధావుల మౌనం సమాజానికి ప్రమాదం. రాష్ట్రాభివృద్ధిపై చిత్తశుద్ధి ఉండి మౌనంగా ఉంటున్న వాళ్లందరూ దయచేసి బయటకొచ్చి గొంతు విప్పాల్సిన సమయం ఇది'' అన్నారు. త్వరలో తన భవిష్యత్తు ప్రణాళిక వెల్లడిస్తానని డీఎల్ చెప్పారు.

# గంటా శ్రీనివాసరావు దారెటు?



విశాఖపట్టణం, అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: రాజకీయ భవిష్యత్పై ఎన్నో ఊహాగానాలు, మరెన్నో అంచనాలు వినిపించాయి. కానీ.. హఠాత్తుగా యూటర్న్ తీసుకుని ఇప్పుడు మళ్లీ పార్టీకి విధేయత ప్రకటిస్తున్నారు. ఇంతకీ ఆయనలో వచ్చిన ఈ మార్పునకు కారణం ఏంటి? ఎవరా నాయకుడు?గంటా శ్రీనివాసరావు. విశాఖజిల్లా రాజకీయాల్లో మూడు దశాబ్దాలకుపైగా ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రిగా ఒక వెలుగు వెలిగారు. మిగిలిన రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో వ్యూహాలను మారిస్తే.. గంటా మాత్రం నియోజకవర్గాలను.. పార్టీలను మారుస్తారనే విమర్శ ఉంది. 2019 ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి గెలిచారు. టీడీపీ అధికారం కోల్పోవడంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు గంటా. నియోజకవర్గ బాధ్యతలను మేనల్లుడి చేతుల్లో పెట్టేసి..కేడర్కు, ప్రజలకు దూరం పాటిస్తూ వచ్చారు ఈ మాజీ మంత్రి. రెండేళ్లుగా ఇదే వైఖరిని ప్రదర్శించడంతో గంటా రాజకీయంగా ఎటువైపు వెళతారనేది ఎప్పుడూ చర్చగా ఉండేది. సమయం వచ్చినప్పుడు రాజకీయ భవిష్యత్పై చెబుతాను అనేవారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే గంటా పార్టీ మారిపోతారని ప్రచారం జరిగింది. ఆ దిశగా ఆయన ప్రయత్నాలు చేసినట్టు స్వయంగా అధికారపార్టీ నేతలే చర్చించుకునేవారు. మంత్రి అవంతి శ్రీనివాస్, మరో కీలక నేత వ్యతిరేకించిన కారణంగా గంటాకు వైసీపీలో ఎంట్రీ దక్కలేదనేది మరో ప్రచారం. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేక పోరాటం కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం పెద్ద సంచలనమైంది. రాజీనామాను ఆమోదించాలని గంటా కోరినప్పటికీ ఎటువంటి పురోగతి లేదు. చంద్రబాబుకు చెప్పకుండా రాజీనామా చేయడంతో టీడీపీతో తెగతెంపులు ఖాయమని అనుకున్నారు.ఇప్పుడు గంటా యాక్టివ్ కావడంతో.. గతంలో ఆయన ఎమ్మెల్యేగా పనిచేసిన నియోజకవర్గాల నుంచి నాయకులు వచ్చి మాట్లాడి వెళున్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంత కాపు నాయకులతో మాజీ మంత్రి సమావేశం ఆసక్తిని రేకెత్తించింది. ఇటీవల జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చేసిన ప్రకటనపై వీరి మధ్య చర్చ జరిగిందట. దీంతో గంటా చూపు జనసేన వైపు మళ్లిందా అనే ఊహాగానాలు వినిపించాయి. అయితే గంటా ఎక్కడా బయటపడకపోగా టీడీపీకి విధేయతను చాటే ప్రయత్నం చేయడం స్వపక్షానికి, విపక్షనికి కొత్తగా కనిపిస్తోందట.టీడీపీ నేత పట్టాభి కామెంట్స్ అనంతర పరిణామాలపై గంటా స్పందించిన తీరు కొత్తగా ఉందట. పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వచ్చిన ఆయన.. మరోసారి పార్టీలో చురుగ్గా మారేందుకు ప్రయత్నిస్తున్నారనే సంకేతాలు వెలువడ్డాయి. అధిష్ఠానం బంద్ పాటించమని ఆదేశిస్తే రెస్పాండ్ అయ్యారు గంటా. నియోజకవర్గస్థాయిలో నిరసనలు గట్టిగా జరగాలని నిర్దేశించారు. చంద్రబాబు దీక్షకు బహిరంగ మద్దతు ప్రకటించారు కూడా. గంటా తాజా చర్యలను అధికారపార్టీ ఎండగడుతోంది. ఇంతకాలం జనం గురించి పట్టించుకోని గంటాకు ముఖ్యమంత్రిని దూషించిన వారిని వెనకేసుకుని రావడం ఎంతవరకు సమంజసమో చెప్పాలని బహిరంగ వేదికలపై ప్రశ్నిస్తోంది. వాస్తవానికి గంటా శ్రీనివాస్ తాను ఎప్పుడూ పార్టీ మారతానని కానీ.. ఆ ఉద్దేశం ఉందని కానీ బయటపడలేదు. సమయం వచ్చినప్పుడు చెబుతాను అనే మాట తప్ప బయటపడిన దాఖలాలు లేవు. ఇప్పుడు వేస్తున్న ఎత్తుగడలు చూస్తే వచ్చే ఎన్నికల నాటికి టీడీపీ, జనసేన కలిసి వెళ్తాయనే సంకేతాలు వస్తున్నాయి. దీంతో ఆయన టీడీపీలోనే కొనసాగుతూ.. మరోసారి భీమిలి నుంచి పోటీ చేస్తారని సన్నిహిత వర్గాలు చెప్పుకుంటున్నాయి.

## వివాదాల రజనీ...!

గుంటూరు, అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: అతి సర్వత్రా వర్జయేత్.. అంటారు. ఒక్కోసారి శృతి మించిన ప్రచారం కూడా వికటిస్తుంది. చేసేది తక్కువ చెప్పుకునేది ఎక్కువగా అన్న ముద్ర పడిపోతే నిజం చెప్పినా జనం నమ్మలేని పరిస్థితికి వస్తుంది. ఇప్పుడు చిలకలూరి పేట ఎమ్మెల్యే విడదల రజనీ కూడా అదే పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఆమె అడుగు వేస్తే వెంటనే ఫొటోలో సోషల్ మీడియాలో దర్శనమిస్తాయి. ఆమె కోసం ఏకంగా ఒక టీం పనిచేస్తుంది. అలా సోషల్ మీడియా ద్వారా ఎమ్మెల్యేగా ఎన్నికయిన నాటి నుంచి విడదల రజనీ విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్నారు.కరోనా సమయంలోనూ ఆమె చేసింది తక్కువ చెప్పింది ఎక్కువ అన్నట్లు ప్రచారం చేసుకున్నారన్న విమర్శలు ఉన్నాయి. విడుదల రజనీ ఫేస్ బుక్, వాట్సప్, ట్విటర్ ద్వారా ప్రజల్లో నిత్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అప్పుడప్పుడు అధికారులకు వార్నింగ్ లు ఇవ్వడం కూడా కన్పిస్తాయి. ఒకరకంగా చెప్పాలంటే రజనీ ఏ చిన్న పనిచేసినా క్షణాల్లో సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తాయి. విడుదల రజనీకి ఈ ప్రచారం ఇబ్బంది పెట్టేలా కన్పిస్తుంది.విడదల రజనీ మంత్రి పదవిని ఆశిస్తున్నారు. తొలి సారి గెలిచినప్పటికీ సామాజికవర్గం కోటాలో ఆమె జగన్ కేబినెట్ లో చేరాలనుకుంటున్నారు. గుంటూరు జిల్లాకు జగన్ వస్తే చాలు విడదల రజనీ హడావిడి ఇక చెప్పలేం. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సహకారంతో తనకు మంత్రి పదవి వస్తుందని విడదల రజనీ గట్టిగా విశ్వసిస్తున్నారు. అందుకోసం ఇటీవల కాలంలో ప్రచారాన్ని ఎక్కువగా చేసుకుంటున్నారు.అయితే వివాదాలతో ఆమెకు మంత్రి పదవి దక్కకపోయే ఛాన్సుంది. విడదల రజనీ స్థానికంగా మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ తో సఖ్యత లేదు. అలాగే నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలతో కూడా పొసగడం లేదు. కమ్మ సామాజికవర్గం నేతలతో గొడవలు ఆమెను పదవికి దూరం చేసేలా ఉన్నాయి. అంతేకాకుండా తొలిసారి ఎమ్మెల్యే కావడం, గుంటూరు జిల్లా లో బీసీ నేత కావడం విడదల రజనీకి మైనస్ పాయింట్లు అని చెబుతున్నారు.

## టీడీపీ ఓటు ఎటు వైపు..?

కడప, అక్టోబరు 25,:బద్వేలు ఉప ఎన్నికకు ఇంకా వారం రోజులు సమయం ఉంది. ఈలోపు బద్వేలు టీడీపీ నేతలు ఎటువైపు మొగ్గు చూపుతారన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. అసలు పోటీ చేయకపోవడమే పెద్ద తప్పిదంగా స్థానిక టీడీపీ నేతలు భావిస్తున్నారు. మరో ఓటమిని ఖాతాలో వేసుకోలేక, ఖర్చును భరించలేకనే చంద్రబాబు ఎన్నికల నుంచి తప్పుకున్నారని తమ్ముళ్లు భావిస్తున్నారు. లేదంటే కనీసం పార్టీ జెండా ఎగిరేదని, ఈ నిర్ణయంతో కనీసం పదిహేను నుంచి ఇరవై శాతం ఓట్లు దూరమవుతాయని కూడా టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎవరు చెప్పమన్నారు పోటీ చేస్తామని. ముందుగా రాజశేఖర్ ను అభ్యర్థిగా ప్రకటించడంతో పార్టీ నేతలు ఏర్పాట్లు చేసుకున్నారు. రాజశేఖర్ మాత్రం తాను పైసా ఖర్చు పెట్టలేనని, పార్టీ భరిస్తే పోటీ చేయడానికి సిద్ధమని తెలిపారు. కనీసం నాలుగైదు కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. తిరుపతి ఉప ఎన్నికలకే దాదాపు ముప్ఫయికోట్ల రూపాయలకు పైగానే టీడీపీ ఖర్చు చేయాల్సి వచ్చింది. సీనియర్ నేతలు కూడా నిధుల కోసం చేతులు చాచడం కన్పించింది.దీంతో పాటు పవన్ కల్యాణ్ జనసేన పోటీ చేయడం లేదని ప్రకటించారు. దీంతో ఏకగ్రీవమవుతుందని చంద్రబాబు భావించారు. కానీ బీజేపీ, జనసేన బరిలో ఉండటంతో బద్వేలులో ఇప్పుడు ఎన్నికల వాతావరణం నెలకొంది. నియోజకవర్గం అంతటా వైసీపీ జెండాలు ఎగురుతున్నాయి. బీజేపీ, జనసేన కాంగ్రెస్ పార్టీ జెండాలు కూడా కన్పిస్తున్నాయి. కానీ ఎటొచ్చీ టీడీపీ జెండాలే అస్సలు కన్పించకుండా పోయాయి. పార్టీ స్థానిక నేతలు దీనిని తప్పుపడుతున్నారు.ఇప్పుడు టీడీపీ అటు నేరుగా బీజేపీ?కి మద్దతివ్వలేదు. కాంగ్రెస్ కు లోపాయికారిగా సహకరించలేదు. ఒకసారి ఓట?లు టర్న్ అయ్యాయంటే తిరిగి తెచ్చుకోవడం కష్టమే. అందుకే నియోజకవర్గ మంతా పండగ వాతావరణం ఉన్నా టీడీపీ నేతల మోహాల్లో నవ్వులు లేవు. చంద్రబాబు ఎన్నికల నుంచి తప్పుకుని పొరపాటు చేశారంటున్నారు. టీడీపీ ఓటు బ్యాంకు ఇప్పుడు బీజేపీ, కాంగ్రెస్ చీల్చుకుంటే పరవాలేదు. వైసీపీకి మళ్ల కూడదనే లోకల్ టీడీపీ లీడర్లు వేయి దేవుళ్లకు ప్రార్థనలు చేస్తున్నారు.

# ఏఐఎస్ఎఫ్ 48వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: ఏఐఎస్ఎఫ్





గోనెగండ్ల అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: గోనేగండ్ల లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు రంగస్వామి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర మాట్లాడుతూ కర్నూలు నగరంలో అక్టోబర్ 29 30 31 న జరిగే ఏఐఎస్ఎఫ్ 48వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, రాష్ట్రంలో నూతన విద్య విధానం తీసుకొస్తున్నామన్న పేరుతో విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలనే ధోరణితో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు, నూతన విద్యా విధానాన్ని అమలు చేయడం వలన రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ స్థాయిలో పేద,మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు,రాష్ట్రవ్యాప్తంగా 25 వేలకు పైగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం చేతకాకప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసే కార్యక్రమం చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వం యొక్క పనికిమాలి చర్య అని దుయ్యబట్టారు,నూతన విద్యా విధానం అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 30 వేలకు పైబడిన ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, ఆ నిర్ణయాన్ని తక్షణం విరమింప చేసుకోవాలని డిమాండ్ చేశారు, నిజంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్న ఆలోచన ఉంటే గతంలో మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలు మరియు వసతి గృహాలను ప్రారంభించి గ్రామీణ స్థాయిలో విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు, ఇప్పటికే అమ్మ ఒడి పథకం పేరుతో ఒక కుటుంబంలో ఒకరికి నగదు జమ చేకూర్చి మిగతా విద్యార్థులకు ప్రభుత్వం నుండి అందాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్పులు లాంటి పథకాలను కోత విధించడం అత్యంత దారుణమైన విషయమన్నారు, కరువు జిల్లా విద్యార్థులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు, కరువు జిల్లా అయినా జిల్లా విద్యార్థులకు ప్రత్యేకమైన కరువు స్కాలర్షిప్లు మంజూరు చేసి, అన్ని రకాల ఫీజులను రద్దు చేసి ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు,ఇలాంటి అనేక విద్యారంగ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటించడానికి కర్నూల్ లో జరిగే ఏఐఎస్ఎఫ్ 48వ రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నాయని మహాసభలకు జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సుధాకర్, మునిస్వామి, కాసిం, రవి, జలీల్, చిన్న, రంగన్న,తదితరులు పాల్గొన్నారు లిమండల నూతన కమిటిలి

మండల అధ్యక్షుడు సురేష్
మండల ఉపాధ్యక్షులు
1.రవి
2. నరేంద్ర
3 సలీం
4. గోవర్దన్
మండల కార్యదర్శి శాంత కుమార్
సహాయ కార్యదర్శి
1. రాజేష్
2. విష్ణు
3. శేఖర్
4. రవి
మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి. హరి కృష్ణ
మండల సభ్యులు 60మంది విద్యార్థులను ఏన్నకోవడం జరిగింది తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ పరిశీలించిన డిఎంఅండ్హెచ్ఓ సుహాసిని



బంటుమిల్లి అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: మచిలీపట్నం వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుహాసిని సోమవారం కృష్ణాజిల్లా బంటుమిల్లి మండలం లో పర్యటించారు బంటుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 9 గ్రామ సచివాలయాలు కోవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్ జరుగుతుంది నాగేశ్వరావు పేట సచివాలయంలో జరుగుతున్న వ్యాక్సినేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు గతంలో ఎంతమందికి వ్యాక్సిన్ వేశారు ఎంతమందికి వేయాల్సి ఉందని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు తప్పనిసరిగా వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి మొదటి రెండవ సారి వ్యాక్సినేషన్ వేయించుకునేందుకు మోటివేషన్ చేయాలన్నారు కరోనా పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని భౌతిక దూరం పాటించాలని అవసరం అయితే తప్ప ఇళ్ళల్లో నుండి బయటకు రావద్దని శానిటేషన్ అందరూ వాడాలని ఈ సందర్భంగా సుహాసిని కొన్ని సూచనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మహేశ్వర సాయి స్వరూప హెచ్వి రవణమ్మ ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## బందరు రోడ్లపై ఆవులను దూర ప్రాంతాలకు తరలింపు



మచిలీపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణా జిల్లా శ్రీ సిద్దార్థ్ కౌశల్ కఠిన ఆదేశాల మేరకు బందరు రోడ్లపై నిర్లక్ష్యంగా వదిలి వేయబడిన పశువులను గత కొన్నిరోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పట్టుకున్న పోలీసు శాఖ మరియు మున్సిపల్ కార్పోరేషన్ శాఖ అధికారులు వాటిని బందరు బృందవనపుర గోసంఘంలో పెట్టడం జరిగింది. బందరు డి ఎస్ పి మాశుమ్ బాషా మాట్లాడుతూ ఇప్పటివరకు దాదాపు 175 ఆవులను గుర్తించి వాటిని గోశాలకు తరలించడం జరిగింది. చట్టప్రకారం తగిన సమయం ఇచ్చి పిదప దఫదఫాలుగా 99 ఆవుల యజమానులను గుర్తించి వారికి జరిమానాలు విధించి అప్పజెప్పడం జరిగింది. ఎటువంటి యజమానులు లేని 51 ఆవులను 10 రోజుల క్రిందట వివిధ గోశాలలను తరలించడం జరిగింది. తదుపరి మిగిలిన 25 ఆవులను అన్ని చర్యలు తీసుకున్న పిదప వాటికి యజమానులు లేరని గుర్తించి ఈరోజు దూర ప్రాంతాల గోశాలలకు తరలించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డి ఎస్ పి భరత్ మాతాజీ మాట్లాడుతూ బందరు రోడ్లపై పశువుల సమస్య పూర్తిగా పరిష్కరించబడే వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగించబడుతుందని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఎవరెవరు రోడ్లపై పశువులు వదులుతున్నారో గుర్తించామని, జరిమానా కట్టి తమ పశువులను తీసుకువెళ్లిన యజమానులు రెండవసారి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఔత్సాహికులు ముందుకు వచ్చి ఇలాంటి ఆవులను దత్తత తీసుకుని, మరలా వాటిని రోడ్డు మీదకు రాకుండా బాధ్యత గా పెంచుకోవలసినదిగా కోరుతున్నామని, ఆసక్తి కలవారు సంప్రదించవలసినదిగా కోరుతున్నామని పోలీసులు తెలిపారు.

## డెంగ్యూవ్యాధి నివారణమందు ఉచితపంపిణీ



చీరాల(ఒంగోలు) అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: : పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో, చీరాల మండలం దేవాంగపురి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బి.వి.అండ్ బి.యన్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం వారి ఆధ్వర్యంలో, ఉచితముగా డెంగ్యూ వ్యాధి నివారణ హెూమియో మందును గ్రామంలో ప్రతీ ఇంటికి అందేలా,గ్రామ వాలంటీర్ల సహకారంతో పంపిణీ కార్యక్రమమును నిర్వహించారు . డెంగ్యూ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా ఈ మందును పంపిణీ చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అంజయ్య , పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు పుల్లెల నాగేశ్వరరావు, మారుటూరి రాఘవేంద్రరావు, పన్నెం వెంకటేశ్వరరావు, పృధివి ఆనంద్, నాసిక మోహన్ రావు, పాఠశాల కరస్పాండెంట్ బీరక కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వలివేటి మురళీకృష్ణ సామాజిక సేవాదృక్పథం స్ఫూర్తి దాయకం



చీరాల(ఒంగోలు) అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: : సామాజిక సేవాదృక్పథంతో, పదిమందికి ఉపయోగపడేలా, చీరాల ఇంజనీరింగ్ కళాశాలల సి.ఇ.ఓ.వలివేటి.మురళీకృష్ణ చేపడుతున్న సామాజిక సేవాకార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని, మున్సిపల్ వైస్‌చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, వార్డుకౌన్సిలర్ చీమకుర్తి.బాలకృష్ణ, పలువురువక్తలు అన్నారు.రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, నూనె రంగనాయకులుపానకాలు మునిసిపల్ హైస్కూల్ గ్రౌండ్లో,వలివేటి మురళీకృష్ణ తన భార్య స్వర్గీయ.వలివేటి.జయశ్రీ జ్ఞాపకార్థం, రూ. 25వేలఖర్చుతో, వాకర్స్ కూర్చోవడానికి, ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలను, ముఖ్య అతిథులుగా హాజరైన, జైసన్‌బాబు,చీమకుర్తి.బాలకృష్ణ లు ప్రారంభించారు.



డెంగ్యూవ్యాధి నివారణ హెూమియో మందులను పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్ష కార్యదర్శులు దోగుపర్తి వెంకట సురేష్, పోలుదాసు.రామకృష్ణ, గాజుల శ్రీహరి, లక్ష్మీ ప్రతాప్, ఎం.ఎస్,చింతా రమేష్, పి.శివాంజనేయ ప్రసాద్, ఉమామహేశ్వరరావు, దేగల తిరుపతిరావు చారు గుళ్ల.గురు ప్రసాద్, పూర్ణచంద్రరావు, రోటరీ సభ్యులు, వాకర్స్, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాపు సంఘం జిల్లా అధ్యక్షులు



చీరాల(ఒంగోలు) అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: : చీరాలమండలం, రామకృష్ణాపురంలో పెద్దకత్తుల.లక్ష్మయ్యమనవడి వివాహ మహోత్సవానికి, కాపునాడు జిల్లా కన్వీనర్ ఆమంచి శ్రీనివాసరావు(స్వాములు) హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. కాపు సంఘం జిల్లా అధ్యక్షులు ఆమంచి.స్వాములు, కాపు సంఘ ప్రముఖులు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆమంచి



చీరాల(ఒంగోలు) అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: : చీరాల మండలం రామకృష్ణాపురంలో, పెద్దకత్తుల లక్ష్మయ్య మనవడి వివాహ మహోత్సవానికి, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆమంచితో పాటు, కౌన్సిలర్ పాపిశెట్టి సురేష్ నాయుడు, షేక్ రెహమాన్, షేక్ బాబు, ఉప్పులూరి విజయ్,రామకృష్ణాపురం యూత్ పాల్గొన్నారు.

## క్రీడాసామర్థ్యం పెంపొందించుకుంటే, పోలీసు వృత్తిపరంగా మంచి ప్రాధాన్యత ఉంటుంది

చీరాల(ఒంగోలు)అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: : క్రీడాసామర్థ్యం పెంపొందించుకుంటే, పోలీసు వృత్తిపరంగా మంచి ప్రాధాన్యత ఉంటుందని,టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ జరంబుల శ్రీను అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పురస్కరించుకుని, ఏంగా ల ఆంధ్ర రత్న హైస్కూలులో జరిగిన సమావేశంలో, ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈవ్ టీజింగ్, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీసులు స్నేహశీలురుగా భావించి,వారితో కష్టాలను చెప్పుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శివకుమారి, సచివాలయం మహిళా పోలీస్ శిరీష, ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు, ఉపాధ్యాయులు పవని భాను చంద్ర మూర్తి, సీహెచ్ మాధవి, కె.సుశీల తదితరులు పాల్గొన్నారు.




## స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్



ఏలూరు,అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు నిర్ణీత గడువులోగా పూర్తి పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారులు చెప్పిన విషయాలను సావధానంగా విని సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. తదనంతరం గోదావరి సమావేశ ప్రాంగణంలో షెడ్ లో వేచి ఉన్న అర్జీ దారుల వద్దకు స్వయంగా వెళ్లి వారివద్దనుండి దరఖాస్తులు అక్కడి కక్కడే తీసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించ వలసిందిగా సంబంధించిన అధికారులు లకు ఆదేశించారు. అర్జీదారుల విన్నపాలను పూర్తిగా విని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్జీ దారులను అక్కున చేర్చుకుని వారిని ఓదార్చారు. కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్కడ పేదవారికి సాగు చేసుకునేందుకు గత యాభై సంవత్సరాల క్రితం డి పారం పట్టా మంజూరు చేయడం జరిగిందని ,అప్పటినుంచి అభూములు సాగుచేసుకుని జీవనం సాగించడం జరుగుతుందని , ఆ భూముల కు వెళ్లేందుకు ఒకే పుంతదారి ఉందని , 50 సంవత్సరాలనుండి ఆ పుంత దారి ద్వారా రాకపోకలు కొనసాగించడం జరుగుతుందని, అయితే 4.10.2021 న కొప్పర్తి పెంటయ్య అతని కుమారుడు ఆ పుంత రోడ్డు ను ఆక్రమించుకుని రోడ్డును వారి పొలంలో కలిపేసుకున్నారని మా భూములకు వెళ్లేందుకు రోడ్డు లేనందున ఆపుంత రోడ్డు స్వాధీనం చేసుకుని పుంత రోడ్డును ఏర్పాటు చేయవలసిందిగా తడికలపూడి గ్రామ ప్రజలు బాలరాజు , వెంకటేశ్వర రావు , సుందర్రావు , కె నాగరాజు దరఖాస్తులు చేశారు. ఏలూరు మండలం బీడీ కొలని తంగేళ్లమూడి గ్రామపంచాయతీ లో నివాసం ఉంటున్న బి. శివరామకృష్ణ అనే వికలాంగుడు తన తల్లిదండ్రులకు 96 గజాల స్థలం ఉందని ఆ స్థలంలో శివరామకృష్ణ కు తెలియకుండా వాళ్ల తల్లిదండ్రులు ఇతని తమ్ముడికి ఆ స్థలం తల్లిదండ్రులు రాసేసారని పెద్ద కుమారుడైన శివరామకృష్ణ అందులో ఇంటిస్థలం ఇప్పించవలసినదిగా కలెక్టర్ గారికి విన్నవించాడు . ఏలూరు మండలం బి డి నుంచి టి. నూకరాజు కు వికలాంగుల పెన్షన్ గత నెల నుండి నిలుపుదల చేయడం జరిగిందని ఆ పెన్షన్ పునరుద్ధరించ వలసినదిగా కలెక్టర్ గారికి దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తులను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొవ్వూరు మండలం పినకాలమెట్టి గ్రామానికి చెందిన వికలాంగుడు చివ్వటం కొండయ్య తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయవలసిగా జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తులు సమర్పించారు. ఉంగుటూరు మండలం ఉప్పకపాడు గ్రామం రోడ్డు పాడైపోయినదని ఉప్పకాపాడు చెక్ పోస్టు నుండి ఉప్పకాపాడు గ్రామం వరకు సుమారు 1500 మీటర్ల రోడ్డు చుట్టుపక్కల ఐదు గ్రామాలకు రాకపోకలు సాగించే రోడ్డు అని వర్షాలకు పూర్తిగా పాడైందని , నూతన రహదారి మంజూరి చేయవలసిందిగా గ్రామ ప్రజలు మంగరాజు , సుబ్రహ్మణ్యం , ఇందిరా తదితరులు కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పించారు ఈరోజు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో లో వివిధ సమస్యలకు సంబంధించి 355 అర్జీలు అందగా వాటిలో వివిధ శాఖలకు చెందిన అవి ప్రధానంగా రెవెన్యూ 117 ,సెర్ప్ పెన్షన్లు 60, పోలీస్ శాఖ 40 , పంచాయతీ రాజ్ శాఖ 29 , మున్సిపాలిటీ. 23 , సివిల్ సప్లై 15, సాంఘీక సంక్షేమ శాఖ 12 తదితర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు రావడం జరిగింది. ఈ రోజు నిర్వహించిన స్పందన కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ )డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) హిమాన్షు శుక్లా , జయింట్ కలెక్టర్( హౌసింగ్ ) సూరజ్ గానోరే ,జాయింట్ కలెక్టర్ ( సంక్షేమం ) శ్రీమతి పద్మావతి ,డి ఆర్ ఓ , వి డేవిడ్ రాజు , వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు .

## ఒకేరోజు లక్షా యాభైవేల ఉద్యోగాలు ఇచ్చాం: మంత్రి అనిల్

నెల్లూరు,అక్టోబరు 25 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో ఒకేరోజు లక్షా యాభైవేల ఉద్యోగాలను ఇచ్చిన ఘనత సీఎం జగన్‌ది అని మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు ఆగిపోయాయని డ్రామోజీరావు పత్రికలో తప్పుడు కథనాలు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. కులగజ్జితో రామోజీ రావు వార్తలు ఇస్తున్నారన్నారు. రామోజీ రావు దిగజారుడు వార్తలు రాయటం భావ్యం కాదని ఆయన హితవు పలికారు. రూ.50 వేల కోట్లు ఖర్చు పెట్టమంటున్న టీడీపీ ఏ ప్రాజెక్ట్ పూర్తి చేసిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. నీరు చెట్టు పేరుతో వేలకోట్లు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. టీడీపీ హయాంలో కమీషన్లకు కక్కుర్తి పడటం వల్లే ప్రాజెక్టులకు గ్రహణం పట్టిందన్నారు. ఐదేళ్లలో టీడీపీ వైఫల్యాలు రామోజీరావుకి కనిపించలేదా అని ఆయన ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ప్రాజెక్టులని కూడా టీడీపీ పూర్తి చేయలేకపోయిందన్నారు. రాష్ట్రంలో టీడీపీ ఒక్క ప్రాజెక్టని కూడా ప్రారంభించలేదన్నారు.



# వరుడు ఏంటో కానీ.. పెళ్లిని కూడా వదిలిపెట్టరా?



పబ్లిసిటీ కోసం మనవాళ్లు దేనినీ వదలిపెట్టడం లేదు. పెళ్లిని కూడా తమ సినిమా ప్రమోషన్ కి వాడేసాడు టాలీవుడ్ యంగ్ హీరో నాగశౌర్య. తను నటిస్తున్న తాజా చిత్రం వరుడు కావలెను ప్రమోషన్స్ కోసం ఎంచుకున్న వేదిక తాజాగా చర్చకు వచ్చింది. ఫ్యామిలీ ఎంటర్టైనర్గా రూపొందిన ఈ చిత్రం ఈ నెల 29న వరల్డ్ వైడ్గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర ప్రచార కార్యక్రమాలని చిత్ర బృందం ప్రారంభించింది. ఇటీవల సంగీత్ ఈవెంట్ అంటూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. అయితే ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్న హీరో నాగశౌర్య ఈ మూవీ ప్రమోషన్స్ కోసం ఏ చిన్న ఛాన్స్ దొరికినా వదలడం లేదు. తాజాగా ఓ పెళ్లి వేడుకని కూడా తమ చిత్ర ప్రచారం కోసం వాడేశారు.ట్రైలర్ లాంచ్ ని క్రేజీ హీరోయిన్ బుట్టబొమ్మ పూజా హెగ్డేతో చేయించిన టీమ్ ప్రచార జోరుని పెంచేశారు. ఇదే క్రమంలో హీరో నాగశౌర్య.. హీరోయిన్ రీతూ వర్మ ఇద్దరూ కలిసి ఓ పెళ్లి వేడుకలో తళుక్కున మెరిసారు. అనార్కలీ డ్రెస్ లో రీతూ వర్మ.. సెమీ ఫార్మల్ డ్రెస్ లో హీరో నాగశౌర్య ఓ పెళ్లి వేడుకలో సందడి చేశారు. నూతన జంటని జంటగా ఆశీర్వదించారు కూడా. ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట సందడి చేస్తున్నాయి. యంగ్ హీరో తన సినిమా ప్రమోషన్ కోసం పెళ్లిని కూడా వదల లేదు కదా అని నెటిజన్స్ కామెంట్లు కురిపిస్తున్నారు.లేడీ డైరెక్టర్ లక్ష్మీ సౌజన్య ఈ మూవీ ద్వారా దర్శకురాలిగా పరిచయం అవుతోంది. శౌర్య– రీతూ వర్మ తొలి కలయికలో ఈ మూవీని సితార ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్పై సూర్యదేవర నాగవంశీ నిర్మించారు. కుటుంబ ఆడియెన్ ని థియేటర్లకు రప్పించడమే ధ్యేయంగా ఈ సినిమా కంటెంట్ ని మలిచారని తెలుస్తోంది.

# బాలయ్య 'ఆహా' షో లో బిబి నటరాజ్ కు ఏం పని?

నందమూరి బాలకృష్ణ ఆహా టాక్ షో అన్ స్టాపబుల్ ను ఎప్పుడెప్పుడు స్ట్రీమింగ్ చేస్తామా అంటూ అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆహా వారు ఈ టాక్ షో ను భారీ ఎత్తున ప్లాన్ చేస్తున్నారు. గతంలో వచ్చిన సమంత సామ్ జామ్ టాక్ షో కంటే భారీగా ఖర్చు పెట్టడంతో పాటు ఓ రేంజ్ లో ప్రమోట్ చేసేందుకు ప్రోమోలను కూడా భారీగా షూట్ చేస్తున్నారు. ఈ షో కోసం ప్రత్యకంగా ఒక పాటను కూడా కంపోజ్ చేయించారనే వార్తలు వస్తున్నాయి. ఆ పాటకు నటరాజ్ మాస్టర్ ఆధ్వర్యంలో బాలయ్య స్టెప్పులు వేస్తున్నాడట. బిగ్ బాస్ సీజన్ 5 నుండి ఎలిమినేట్ అయిన తర్వాత అక్కడక్కడ ఇంటర్వ్యూలు ఇస్తూ కనిపించిన నటరాజ్ మాస్టర్ కు ఈ ఆఫర్ ఖచ్చితంగా కమ్ బ్యాక్ మాదిరిగా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.బాలకృష్ణ తో నటరాజ్ మాస్టర్ వేయించిన స్టెప్పులు ఏంటీ.. ఆ స్టెప్పులు ఎప్పుడు చూస్తామా అంటూ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా ఈ షో నిలుస్తుందనే నమ్మకం అందరిలో కనిపిస్తుంది. ప్రముఖ స్టార్స్ ను బాలయ్య ఇంటర్వ్యూ చేయబోతున్నాడు అనే ఒక థాట్ అందరిలో ఎగ్జైట్ ను కలిగిస్తుంది. దానికి ఈ డాన్స్ ఇతర విషయాలు మరింతగా హంగులు దిద్దబోతున్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బాలయ్య తో ఇప్పటికే ప్రశాంత్ వర్మ రెండు మూడు ప్రోమోలను షూట్ చేయడం జరిగింది. ఒకటి రెండు రోజుల్లోనే ఆ ప్రోమోలను రిలీజ్ చేయబోతున్నారు. దీపావళి సందర్భంగా మొదటి ఎపిసోడ్ ను స్ట్రీమింగ్ చేయబోతున్నట్లుగా ఆహా వారు ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు.ఇటీవలే మూడు నాలుగు ఎపిసోడ్స్ కు సంబంధించిన షూటింగ్ అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. కాని గెస్ట్ లుగా ఎవరు వచ్చారు అనే విషయంలో మాత్రం స్పష్టత ఇవ్వలేదు. మొత్తానికి బాలయ్య టాక్ షో ఖచ్చితంగా తెలుగు ఓటీటీ రంగంలో ఒక సంచలనంగా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. టాక్ షో కోసం ఒక కొరియోగ్రాఫర్ ని పెట్టి మరీ ప్రత్యేకంగా డాన్స్ చేయించారు అంటూ ఈ షో కోసం ఆహా వారు ఎంత ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. బాలయ్య ఆహా షో తర్వాత నటరాజ్ మాస్టర్ మరిన్ని సినిమాలను దక్కించుకుంటాడేమో చూడాలి. చాలా స్ట్రాంగ్ అనుకున్న నటరాజ్ మాస్టర్ తన పద్దతి ప్రవర్తన.. వెకిలి నవ్వు వల్ల ప్రేక్షకుల దృష్టిలో విలన్ అయ్యాడు. అందుకే బిగ్ బాస్ సీజన్ 5 నుండి చాలా త్వరగా బయట పడ్డాడు. అయినా కూడా వెంటనే అతడు వర్క్ లో బిజీ అయ్యాడు.

# ఇంట్లో వాళ్లకి కూడా భయపడని షన్నుకు ఆమెంటే భయం



బిగ్ బాస్ సీజన్ 5 నుండి ఈ వారం ప్రియా ఆంటీ వెళ్లి పోయింది. సోషల్ మీడియాలో ప్రియా ఆంటీ చాలా సపోర్ట్ ఆమెకు లభించింది. కాని అనూహ్యంగా ఆమె సన్నీతో నున్నం పెట్టుకుని తన పాపులారిటీని తగ్గించుకుంది. తనను తాను ఎలిమినేట్ చేసుకున్నంత పని చేసింది. మొత్తానికి ప్రియా ఎలిమినేట్ అయిన తర్వాత స్టేజ్ పైకి వెళ్లి నాగార్జున పక్కన నిల్చుని ఇంటి సభ్యులకు తన దృష్టిలో మార్కులు ఇవ్వడం జరిగింది. ఆ మార్కులను ప్రియా తనకు ఇష్టమైన వారికి ఎక్కువ.. కష్టం అయిన వారికి తక్కువ అన్నట్లుగా ఇచ్చింది. ఎవరిని కూడా నొప్పించకుండా జీరో అయితే ఇవ్వలేదు. ప్రియాంకకు తన జాన్ జిగిరి అంటూ 100 మార్కులు ఇచ్చింది. ఇక మానస్ మరియు ఆనీ మాస్టర్ కు 10 మార్కులు ఇచ్చేసింది. సిరి మరియు షన్నూలకు 8.5 మార్కులు ఇవ్వడం జరిగింది. ఇక జెస్సీకి 7 మార్కులు.. రవి కి 7 మార్కులు.. లోబో మరియు విశ్వలకు 5 మార్కులు కాజల్ కు 7 మరియు శ్రీరామ్ కు 8 మార్కులు ఇచ్చింది.షన్నూ గురించి మాట్లాడిన సమయంలో ప్రియా బయటకు వెళ్లిన తర్వాత దీప్తికి ఏమైనా మెసేజ్ చెప్పాలా అంటూ అడిగింది. అప్పుడు మీరు అడినప్పుడే ఆమెకు నా మెసేజ్ అర్థం అవుతుంది అన్నట్లుగా షన్నూ అన్నాడు. దాంతో నాగార్జున కల్పించుకుని దీప్తి సునైన అంటే షన్నూకు కాస్త భయం అన్నట్లుగా కామెంట్స్ చేశాడు. అప్పుడు షన్ను దాన్ని కొనసాగిస్తూ నేను మా ఇంట్లో వారికి కూడా భయపడను కాని దీప్తి కి మాత్రం భయపడుతాను అంటూ షన్నూ చెప్పుకొచ్చాడు. దాంతో ఇంటి సభ్యులు అంతా కూడా గట్టిగా నవ్వేశారు. దీప్తి మరియు షన్నుల ప్రేమ గురించి.. వారు త్వరలో పెళ్లి చేసుకోబోతున్న విషయం గురించి అందరికి తెల్సిందే. ప్రియా వెళ్లి పోయిన తర్వాత కూడా ప్రియాంక చాలా సమయం ఏడ్చేసింది. ఆమెను మానస్ ఓదార్చేందుకు ప్రయత్నించాడు. అందరం వెళ్లేదే కదా.. బయట కలవచ్చు అంటూ ఆమెను కాస్త కంట్రోల్ చేసేందుకు ప్రయత్నించాడు. ఫస్ట్ ఎపిసోడ్ నుండి కూడా ప్రియాంక మరియు ప్రియాలు కనెక్ట్ అయ్యారు. అందరితో ఇద్దరికి కూడా గొడవలు అయ్యాయి కాని వీరిద్దరు ఎప్పుడు కూడా గొడవ పడలేదు. ఇద్దరు ఎదురు ఎదురుగా కూర్చుని గొడప పడ్డది లేదు.. ఎప్పుడు ఇద్దరు గుసగుసలాడుకుంటూనే ఉన్నారు. ఇద్దరు కూడా ఇతర ఇంటి సభ్యుల నుండి పదే పదే గాసిప్స్ చెప్పుకునే వారు. ఇద్దరి మద్య బాండింగ్ చాలా బాగుండేది. ప్రియా వెళ్లి పోవడంతో ప్రియాంక ఒంటరి అయ్యింది అనే ఫీల్ ను ప్రేక్షకులు కూడా వ్యక్తం చేస్తున్నారు.

# పూలరంగడితో 'దర్జా' చూపించనున్న రంగమ్మత్త



హీరోగా మరియు కమెడియన్ గా ఇంకా విలన్ గా కూడా వరుస సినిమాలు చేస్తున్న సునీల్ తాజాగా దర్జా అనే సినిమాను ప్రకటించిన విషయం తెల్సిందే. సినిమా టైటిల్ లోగోను ఇటీవలే రివీల్ చేయడం జరిగింది. ఈ సినిమా చిత్రీకరణ కు ఏర్పాట్లు ముగిశాయట. అతి త్వరలోనే ఈ సినిమాను పట్టాలెక్కించబోతున్నట్లుగా మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఇక ఈ సినిమా లో సునీల్ ఒక విభిన్నమైన పాత్రను చేస్తున్నట్లుగా ఇప్పటికే యూనిట్ సభ్యులు అంటున్నారు. తన ఇమేజ్ కు తగ్గ పాత్రను సునీల్ చేయబోతుండగా ఆయనకు జోడీగా జబర్దస్త్ యాంకర్ రంగమ్మత్త అలియాస్ అనసూయ నటించబోతున్నట్లుగా తెలుస్తోంది. వీరిద్దరి కాంబోను అల్లు అర్జున్ పుష్ప లోనే చూడబోతున్నట్లుగా మొన్నటి వరకు వార్తలు వచ్చాయి.పుష్ప లో ఇద్దరి కాంబో సన్నివేశాలు ఉంటాయో లేదో తెలియదు కాని.. దర్జా సినిమాలో మాత్రం ఫుల్ లెంగ్త్ పాత్రల్లో ఇద్దరు చేస్తున్నారు. ఈ సినిమా సునీల్ మరియు అనసూయ కెరీర్ లకు చాలా పెద్ద విషయం. అనసూయ క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేస్తున్న సమయంలో ఫుల్ లెంగ్త్ రోల్ హీరోయిన్ గా చేయడం చాలా అరుదుగా జరుగుతుంది. సునీల్ తో ఈ సినిమాను చేయబోతున్న అనసూయకు ఖచ్చితంగా ముందు ముందు ఆఫర్ల విషయంలో ఈ సినిమా చాలా హెల్త్ అవుతుందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందుకే దర్జా సినిమా అనసూయకు చాలా కీలకంగా మారింది. మరో వైపు సునీల్ హీరోగా కెరీర్ లో వరుస ఫ్లాప్ ల వల్ల మళ్లీ కమెడియన్ గా సినిమా లు చేయాల్సి వచ్చింది. ఇలాంటి సమయంలో హీరోగా ఆఫర్లు అందివస్తున్నాయి. మళ్లీ వస్తున్న హీరో ఆఫర్లను సునీల్ సద్వినియోగం చేసుకుని దర్జాగా మళ్లీ హీరోగా వరుస సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. భారీ అంచనాల నడుమ రూపొందబోతున్న ఈ సినిమా అనసూయ అభిమానులతో పాటు సునీల్ అభిమానులకు కూడా చాలా ఆసక్తిని కలిస్తుంది. ఈ సినిమా హైదరాబాద్.. భీమవరం మరియు మచిలీపట్నంలో చిత్రీకరించబోతున్నారు. సలీమ్ మాలిక్ దర్శకత్వంలో శివ శంకర్ పైడపాటి ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.

# రొమాంటిక్‌లో ఎమోషన్ చూసి ఎమోషనలైన పూరి !



ఆకాష్ పూరి హీరోగా నటిస్తున్న లేటెస్ట్ సినిమా 'రొమాంటిక్'. ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 29న భారీ స్థాయిలో థియేట్రికల్ రిలీజ్ కాబోతుంది ఈ చిత్రం. అయితే, చిత్రబృందం ఈ సినిమా ప్రమోషన్స్ ను భారీ స్థాయిలో చేస్తోంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు అనిల్ పాదూరి మాట్లాడుతూ ఈ సినిమా చూసిన తర్వాత పూరి ఎలా రియాక్ట్ అయ్యాడో చెబుతూ పూరి పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. 'రొమాంటిక్' ఫస్ట్ కాపీ చూసిన పూరిగారు కన్నీళ్లు పెట్టుకున్నారు. నా సినిమాలో ఇంత ఎమోషన్ ఉందా?. నేను తీసిన 'అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి' సినిమాలో మంచి ఎమోషన్ ఉంది. మళ్లీ ఈ 'రొమాంటిక్' సినిమాలో అంత కంటే ఎక్కువగా ఎమోషన్ ఉంది' అని పూరి చెప్పాడట. 'మోహానికి, ప్రేమకు మధ్య జరిగే కథే 'రొమాంటిక్'. ఇందులో మంచి భావోద్వేగాలు ఉంటాయట. యూత్ తో పాటు కుటుంబ ప్రేక్షకులకు కూడా కనెక్ట్ అయ్యే సినిమా అట ఇది. పూరి జగన్నాథ్ టూరింగ్ టాకీస్, పూరి కనెక్ట్స్ పతాకాల పై పూరి జగన్నాథ్, ఛార్మి ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పూరి తన కుమారుడు కోసం ఈ రొమాంటిక్ కి కథ, స్క్రీన్ ప్లే మరియు డైలాగ్ లను అందించాడు.

# బంగారం పాన్ ఇండియా ట్రయల్ ఫలించేనా?



మాలీవుడ్ యువహీరో దుల్కార్ సల్మాన్ కి తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంది. ఓకే బంగారం చిత్రంతో అతడికి తెలుగు– యువతలో భారీ ఫాలోయింగ్ పెరిగింది. ఆ తర్వాత మహా నటిలో జెమినీ గణేషన్ పాత్రతో ఆకట్టుకున్నాడు దుల్కార్. అటుపై అతను నటించిన సినిమాలు ఇక్కడా తరుచూ అనువాదమవుతోన్న సంగతి తెలిసిందే. కణ్ణుమ్ కణ్ణుమ్ కొల్లయడిత్తాల్ వరణ ఆవశ్యమందు సినిమాలు మాతృకతో పాటు తెలుగులో డబ్ అయి మంచి విజయాలు అందుకున్నాయి. ఈ నేపథ్యంలో దుల్కార్ ఈసారి పాన్ ఇండియా కంటెంట్ ఉన్న సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన కథానాయకుడిగా నటించిన కురుప్పు అనే చిత్రాన్ని పాన్ ఇండియాలో రిలీజ్ చేస్తున్నారు. మలయాళంతో పాటు తెలుగు..తమిళ్..కన్నడం..హిందీ భాషల్లో ఒకేసారి రిలీజ్ అవుతుంది.నవంబర్ 12న థియేటర్లో రిలీజ్ చేయడానికి రెడీ అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాల్ని క్రియేట్ చేసాయి. సుకుమార కురుప్పు అనే ఓ సంచలన వ్యక్తి కథ కావడం విశేషం. కేరళ పోలీసుల్ని ముప్పుతిప్ప లు పెట్టి మూడు చెరువులు నీళ్లు తాగించిన ఓక్రిమినల్ స్టోరీ ఇది. 1984 లో ఇన్సురెన్స్ డబ్బుల కోసం చాకో అనే యువకుడ్ని కారులో బంధించి పెట్రోలు పోసి తగలబెట్టి తానే చనిపోయినట్లు పోలీసుల్ని నమ్మించాడు కురుప్పు. అప్పటి నుంచి ఇప్పటివర కూ ఈకేసు ఇన్వస్టిగేషన్ జరుగుతూనే ఉంది. కురుప్పు ఇప్పటికీ పోలీసులకు పట్టుబడలేదు.చాకో చనిపోయి తల్లిదండ్రుల్ని శోక సంద్రంలో ముంచితే కురుప్పు విలాసవంతమైన జీవితాన్ని ఆస్వాదిస్తున్నాడు. ఇందులో సుకుమార కురుప్పుగా దుల్కార్ సల్మాన్ నటిస్తున్నాడు. ఆ పాత్ర చాలా ఆసక్తికరంగా సాగుతుందని యూనిట్ తెలిపింది. దుల్కార్ కి నటుడిగా మంచి పేరు తీసుకొస్తుందని అంటున్నారు. ఇందులో తెలుగు అమ్మాయి శోభిత దూళిపాళ హీరోయిన్ గా నటించింది. శ్రీనాథ్ రాజేంద్ర న్ దర్శకత్వం వహించాడు. దుల్కార్ సల్మాన్ సొంత నిర్మాణ సంస్థ వేఫరర్ బ్యానర్ చిత్రాన్ని నిర్మిచింది.

## "అచ్చ తెలుగందమే"తో ఆకట్టుకున్న అశోక్ గల్లా !

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు మేనల్లుడు, గుంటూరు జిల్లా ఏంపీ జయదేవ్ గల్లా తనయుడు అశోక్ గల్లా హీరోగా తెలుగు చలన చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య ఈ 'హీరో' సినిమాను తెరకెక్కిస్తున్నాడు. కాగా ఈ సినిమాకి జీబ్రాన్ స్వరాలందిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా ఓ లిరికల్ వీడియో గీతాన్ని రిలీజ్ చేసింది టీమ్."అచ్చ తెలుగందమే" అంటూ సాగిన ఈ పాట ఆకట్టుకుంది. హీరో ప్రేమలో పడిన సందర్భంలో ఈ సాంగ్ వస్తుంది. ఇక ఈ పాటలో అశోక్ గల్లా లుక్స్ అండ్ డ్యాన్స్ సూపర్ స్టార్ ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటుంది. కాస్ట్యూమ్స్, సెట్స్ పాటకు సరిగ్గా సరిపోయాయి. నిధి గ్లామర్ ఈ పాటకి మరో ప్రత్యేక ఆకర్షణ. అమర్‌రాజా మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై పద్మావతి గల్లా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.అశోక్ గల్లా మొదటి సినిమా కాబట్టి సినిమా క్వాలిటీ విషయంలో ఏమాత్రం వెనుకాడలేదు నిర్మాత. ఇక నటుడిగా నిరూపించుకునేందుకు అశోక్ గల్లా గట్టి ప్రయత్నం చేస్తున్నాడు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com